TELTEL/2021/81079

తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

శనివారం జూలై 13,2024


## జూన్ 25.. రాజ్యాంగ హత్యా దినం: కేంద్రం ప్రకటన





B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.

www.aksharavijetha.com., epaper.aksharavijetha.com

email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చూరగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.



సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శనివారం జూలై 13,2024 పేజీలు :8 వెల :రూ 6/-




# తెలంగాణ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

- స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చే దాకా ప్రజల తరపున పోరాడుతూనే ఉండాలి
- రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నాయకులకు దిశా నిర్దేశం చేసిన
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**అక్షరవిజేత,రాజేంద్రనగర్ :** తెలంగాణ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం అవుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని మల్లికా కన్వెన్షన్ లో కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రధాన్, బండి సంజయ్ కుమార్, ఎంపీలు, **వివరాలు 2 పేజీలో**



# ఆక్రమణలపై ఉక్కుపాదం

**ఇందుకు తగ్గట్లుగా 'హైడ్రా'కు రూపకల్పన చేయండి ,ప్రభుత్వ ఆస్తులు, చెరువులు, నాలాల పరిరక్షణ కీలకం**

- పరిధి రెండు వేల చదరపు కిలోమీటర్లు ఉండాలి
- అసెంబ్లీ సమావేశాల నాటికి ముసాయిదా సిద్ధం కావాలి
- ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి




**అక్షరవిజేత హైదరాబాద్:** హైడ్రాను ఆక్రమణలపై ఉక్కు పాదం మోపేలా... ప్రభుత్వ ఆస్తులు, నాలాలు, చెరువులను కాపాడేలా రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆస్తుల విషయంలో ఇష్టారాజ్యంగా వ్యవహరించే వారికి అది ముకుతాడు వేయాల్సి ఉంటుందన్నారు. ఆ పాత్రను సమర్థంగా పోషించేలా హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఎసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్) వ్యవస్థ ఉండాలని స్పష్టం చేశారు. హైడ్రా ఏర్పాటు, విధివిధానాలపై ఆయన శుక్రవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. "వ్యవస్థాగత నిర్మాణం, విధి విధానాలపై విస్తృత స్థాయిలో అధ్యయనం చేయండి. త్వరలో ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల నాటికి ముసాయిదా సిద్ధం కావాలి. హైదరాబాద్ నగర విస్తరణకు వీలుగా ప్రజలకు విస్తృత సేవలు అందించేందుకు ఈ వ్యవస్థ ఉపకరించాలి. కేంద్ర జాతీయ విపత్తుల నిర్వహణ చట్టానికి అనుగుణంగా ఈ నూతన వ్యవస్థ ఉండాలి. ఇందులో ఏయే స్థాయి అధికారులుండాలి, ఎంత మంది సిబ్బంది అవసరం, ఏయే విభాగాల నుంచి డిప్యుటేషన్‌పై తీసుకోవాలి తదితర అంశాలపై స్పష్టమైన ప్రతిపాదనలు సిద్ధం చేయండి. గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు అవుటర్ రింగ్ రోడ్ వరకు రెండు వేల చదరపు కిలోమీటర్ల పరిధిలో హైడ్రా పని చేయాల్సి ఉంటుంది. పని విభజనకు **వివరాలు 2 పేజీలో**

# అక్టోబరు నాటికి 'కాళేశ్వరం'లో నీటి నిల్వ

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

కాళేశ్వరంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో అక్టోబరు లేదా నవంబరు నాటికి పునరుద్ధరణ పనులన్నీ పూర్తి చేసి నీటిని నిల్వ చేసేలా చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ నిర్ణయించింది. ఈ క్రమంలో నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) నుంచి పూర్తి స్థాయి కార్యాచరణ ప్రణాళికను తీసుకునేందుకు వారం రోజుల్లో దిల్లీకి వెళ్లాలని ఆ శాఖ అధికారులు నిర్ణయించారు. ఈ బ్యారేజీల రక్షణ చర్యలు, పునరుద్ధరణ పనులపై శుక్రవారం హైదరాబాద్‌లోని జలసౌధలో ఓఅండ్ఎం ఈఎన్సీ నాగేంద్రరావు నేతృత్వంలో సమీక్ష జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. అందిన వివరాల మేరకు.. ఇప్పటికే ఎన్‌డీఎస్‌ఏ అందజేసిన మధ్యంతర నివేదిక, పరిశోధనలకు సంబంధించిన పురోగతిపై చర్చించారు. బ్యారేజీల వద్ద పరీక్షలు



ఇప్పటి వరకు పూర్తయిన పరీక్షలకు సంబంధించిన నివేదికను సిద్ధం చేయాలని నిర్ణయించారు. సెంట్రల్ సాయిల్ అండ్ మెటీరియల్స్ రీసెర్చ్ స్టేషన్ (సీఎస్‌ఎంఆర్‌ఎస్), సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ (సీడబ్ల్యూపీఆర్‌ఎస్) నిపుణులు క్షేత్రస్థాయిలో పర్యటించి పలు సలహాలు, సూచనలు అందజేశారని నివేదికల రూపకల్పనలో వాటిని పరిగణనలోకి తీసుకోవాలని నిర్ణయించారు. కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ కూడా బ్యారేజీల్లో లోపాలు, పునరుద్ధరణకు సంబంధించి ఎన్‌డీఎస్‌ఏ నుంచి పూర్తి నివేదిక తెప్పించాలని **వివరాలు 2 పేజీలో**

# స్థానిక ఎన్నికల్లో గెలుద్దాం.. రాష్ట్రంలో అధికారం సాధిద్దాం!

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించి.. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి రావడానికి మార్గం సుగమం చేసుకోవాలని భాజపా నిర్ణయించింది. కార్యకర్తల తోడ్పాటుతో లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో భాజపా రెండో స్థానంలో నిలిచిందని ఇది రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి బలమైన సంకేతమని పార్టీ ముఖ్య నేతలు పేర్కొన్నారు. గ్యారంటీలు, హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని పూర్తిగా విస్మరించి పాలన చేస్తోందని విమర్శించారు. ఆ హామీలను అమలు చేసేదాకా భాజపా పోరాడుతుందని ప్రకటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపా అభ్యర్థులను గెలిపించుకుని, పార్టీని మరింత బలోపేతం చేయాలని తీర్మానించారు. శుక్రవారం శంషాబాద్ సమీపంలో భాజపా విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పార్టీ ముఖ్యనేత, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, పార్టీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్, బీజేఎల్పీ నేత ఎ.మహేశ్వర్‌రెడ్డి, జాతీయ ఉపాధ్యక్షురాలు డి.కె.అరుణ, ఎంపీలు ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్, రఘునందన్‌రావు, ఎమ్మెల్యేలు, అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల అభ్యర్థులు, ఇతర భాజపా నేతలు పాల్గొన్నారు. సమావేశంలో వివిధ అంశాలపై 15 తీర్మానాలు చేశారు.

**రాష్ట్ర రాజకీయాల్లో మార్పునకు ఇదే సంకేతం: కిషన్‌రెడ్డి**

"తెలంగాణలో భాజపా 35% పైగా ఓట్లు సాధించడం, పదేళ్లు అధికారంలో ఉన్న భారాసకు ఒక్క లోక్‌సభ సీటు కూడా దక్కకపోవడం మారనున్న రాష్ట్ర రాజకీయాలకు సంకేతం. భారాస మాదిరిగానే కాంగ్రెస్ కూడా పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ ప్రజాతీర్పునకు, రాజ్యాంగ మౌలిక సూత్రాలకు తూట్లు పొడుస్తోంది. కాంగ్రెస్ పార్టీ తక్కువ కాలంలోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది. ఆ పార్టీకి భాజపానే ప్రధాన ప్రత్యామ్నాయమంటూ లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. పార్టీ కార్యకర్తల పదేళ్ల నిరంతర పోరాటం ఫలితంగానే ఎన్నికల్లో విజయం సాధించాం.. వారికి కృతజ్ఞతలు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ గెలిచింది. ఆ పార్టీ నిరంకుశ, అప్రజాస్వామిక విధానాలతో ధర్నాలు, నిరసనలు, అరెస్టులు, లాఠీఛార్జీలతో రాష్ట్రం అట్టుడుకుతోంది. అవినీతి పాలనను ఎండగట్టి ప్రజల సమస్యలపై పోరాటం చేయగలిగితే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం ఖాయం. **వివరాలు 2 పేజీలో**

అక్షర విజేత NEWS
SUBSCRIBE ENABLE NOTIFICATION


# స్థానిక ఎన్నికల్లో గెలుద్దాం.. రాష్ట్రంలో అధికారం సాధిద్దాం!

అక్షరవిజేత తెలంగాణ బ్యూరో
మొదటి పేజీ తరువాయి

**రాష్ట్ర రాజకీయాల్లో మార్పునకు ఇదే సంకేతం: కిషన్‌రెడ్డి**

"తెలంగాణలో భాజపా 35% పైగా ఓట్లు సాధించడం, పదేళ్లు అధికారంలో ఉన్న భారాసకు ఒక్క లోక్‌సభ సీటు కూడా దక్కకపోవడం మారనున్న రాష్ట్ర రాజకీయాలకు సంకేతం. భారాస మాదిరిగానే కాంగ్రెస్ కూడా పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ ప్రజాతీర్పునకు, రాజ్యాంగ మౌలిక సూత్రాలకు తూట్లు పొడుస్తోంది. కాంగ్రెస్ పార్టీ తక్కువ కాలంలోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది. ఆ పార్టీకి భాజపానే ప్రధాన ప్రత్యామ్నాయమంటూ లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. పార్టీ కార్యకర్తల పదేళ్ల నిరంతర పోరాటం ఫలితంగానే ఎన్నికల్లో విజయం సాధించాం.. వారికి కృతజ్ఞతలు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ గెలిచింది. ఆ పార్టీ నిరంకుశ, అప్రజాస్వామిక విధానాలతో ధర్నాలు, నిరసనలు, అరెస్టులు, లాఠీఛార్జీలతో రాష్ట్రం అట్టుడుకుతోంది. అవినీతి పాలనను ఎండగట్టి ప్రజల సమస్యలపై పోరాటం చేయగలిగితే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం ఖాయం. స్థానిక సంస్థల ఎన్నికల్లో అనూహ్య ఫలితాలను భాజపా సొంతం చేసుకుంటుంది" అని కిషన్‌రెడ్డి అన్నారు.

**ప్రత్యామ్నాయం భాజపానే: సంజయ్**

"పార్టీకి 8 ఎంపీ సీట్లు అందించి రాష్ట్రంలో భాజపానే ప్రత్యామ్నాయం అని తెలంగాణ ప్రజలు తీర్పు ఇచ్చారు. వారికి సెల్యూట్. తెలంగాణలో కాంగ్రెస్.. లేదంటే భారాస మాత్రమే అధికారంలో ఉండాలని ఆ రెండు పార్టీలు కుట్ర చేస్తూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నాయి. తెలంగాణలోనూ అధికారంలోకి వచ్చేది భాజపానే. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి ధైర్యం ఉంటే ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లి నిరుద్యోగులతో మాట్లాడాలి" అని బండి సంజయ్ పేర్కొన్నారు.

**1,500 రోజుల కార్యాచరణ: ధర్మేంద్ర ప్రధాన్**

"తెలంగాణలో 2028 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు 1,500 రోజుల కార్యాచరణకు భాజపా కార్యకర్తలు సిద్ధం కావాలి. 35 వేల పోలింగ్ బూత్‌లలో పార్టీని బలోపేతం చేయాలి. యువకులు, ఉద్యమకారులు, మహిళలను పార్టీలోకి ఆహ్వానించాలి. స్థానిక సంస్థలు, సహకార ఎన్నికల్లో విజయానికి కార్యకర్తలు కృషి చేయాలి" అని ధర్మేంద్ర ప్రధాన్ పిలుపునిచ్చారు. ఏపీ, తెలంగాణ, ఒడిశా రాష్ట్రాలు ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటులో కీలకపాత్ర పోషించాయన్నారు. భాజపా అధికారంలో ఉన్నంతకాలం రిజర్వేషన్లకు ఎలాంటి ముప్పు ఉండదని స్పష్టం చేశారు.

# జూన్ 25.. రాజ్యాంగ హత్యా దినం: కేంద్రం ప్రకటన

అక్షరవిజేత తెలంగాణ బ్యూరో
మొదటి పేజీ తరువాయి

కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దాదాపు 50ఏళ్ల క్రితం దేశంలో అత్యయిక స్థితి (%జుఎవతీస్త్రవఅఛ్ఱ%)ని విధించిన జూన్ 25వ తేదీని 'రాజ్యాంగ హత్యా దినం (%ూఝఎజఅఃస్త్ర్ముఝఅ ఝ్ఖ ఱఅఝ్ఖం%)'గా ప్రకటించింది. ఈ మేరకు కేంద్రం శుక్రవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ విషయాన్ని హోం మంత్రి అమిత్ షా 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.

'1975 జూన్ 25న అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ తన నియంతృత్వ పాలనతో దేశంలో అత్యయిక స్థితి విధించి ప్రజాస్వామ్యం గొంతు నులిమేశారు. ఎలాంటి కారణం లేకుండా లక్షలాది మందిని జైల్లో పెట్టారు. మీడియా గళాన్ని అణగదొక్కారు. ఆ చీకటి రోజులకు నిరసనగా ఇక నుంచి ఏటా జూన్ 25ను 'సంవిధాన్ హత్య దివస్'గా నిర్వహించాలని నిర్ణయించాం. ఎమర్జెన్సీ సమయంలో ప్రజలు అనుభవించిన వేదనను, హైడ్రాను ఆక్రమణలపై ఉక్కు




# ఆక్రమణలపై ఉక్కుపాదం




అక్షరవిజేత తెలంగాణ బ్యూరో
మొదటి పేజీ తరువాయి

మోపేలా... ప్రభుత్వ ఆస్తులు, నాలాలు, చెరువులను కాపాడేలా రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆస్తుల విషయంలో ఇష్టారాజ్యంగా వ్యవహరించే వారికి అది ముకుతాడు వేయాల్సి ఉంటుందన్నారు. ఆ పాత్రను సమర్థంగా పోషించేలా హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఎసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్) వ్యవస్థ ఉండాలని స్పష్టం చేశారు. హైడ్రా ఏర్పాటు, విధివిధానాలపై ఆయన శుక్రవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. "వ్యవస్థాగత నిర్మాణం, విధి విధానాలపై విస్తృత స్థాయిలో అధ్యయనం చేయండి. త్వరలో ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల నాటికి ముసాయిదా సిద్ధం కావాలి. హైదరాబాద్ నగర విస్తరణకు వీలుగా ప్రజలకు విస్తృత సేవలు అందించేందుకు ఈ వ్యవస్థ ఉపకరించాలి. కేంద్ర జాతీయ విపత్తుల నిర్వహణ చట్టానికి అనుగుణంగా ఈ నూతన వ్యవస్థ ఉండాలి. ఇందులో ఏయే స్థాయి అధికారులుండాలి, ఎంత మంది సిబ్బంది అవసరం, ఏయే విభాగాల నుంచి డిప్యుటేషన్‌పై తీసుకోవాలి తదితర అంశాలపై స్పష్టమైన ప్రతిపాదనలు సిద్ధం చేయండి. గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు అవుటర్ రింగ్ రోడ్ వరకు రెండు వేల చదరపు కిలోమీటర్ల పరిధిలో హైడ్రా పని చేయాల్సి ఉంటుంది. పని విభజనకు వీలుగా నగరంలో ఇప్పుడున్న జోన్ల తరహాలో భౌగోళిక పరిధిని నిర్దేశించాలి. అవసరమైతే హైడ్రాకు ప్రత్యేక నిధులు కేటాయించే అంశాన్ని పరిశీలిద్దాం.

**అనధికారిక హోర్డింగ్స్ తొలగింపు బాధ్యత కూడా...**

విపత్తుల నిర్వహణతో పాటుగా ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ, చెరువులు, నాలాల కబ్జాలకు అడ్డుకట్ట వేయటం, ఆక్రమణలను తొలగించటం, నిబంధనలను పాటించకుండా పెట్టిన ఫ్లెక్సీలు, హోర్డింగుల తొలగింపు, ట్రాఫిక్ నిర్వహణ, తాగునీరు, విద్యుత్తు సరఫరాలో హైడ్రా కీలకంగా వ్యవహరించాలి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న అనధికారిక హోర్డింగ్స్, ఫ్లెక్సీల తొలగింపు, అపరాధ రుసుము వసూలు బాధ్యతను దానికి బదలాయించాలి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హెచ్‌ఎండీఏ, వాటర్ బోర్డు, విజిలెన్స్, ట్రాఫిక్, విద్యుత్తు, పోలీసు విభాగాలు హైడ్రాతో చక్కటి సమన్వయంతో ముందుకు సాగేలా ప్రణాళికలు ఉండాలి. ఇప్పుడున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ విజిలెన్స్ అండ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ విభాగాన్ని అందుకు అనుగుణంగా పునర్‌వ్యవస్థీకరించాలి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్ ఆమ్రపాలి, గ్రేటర్ హైదరాబాద్ ఈవీడీఎం కమిషనర్ రంగనాథ్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం



అక్షరవిజేత తెలంగాణ బ్యూరో
మొదటి పేజీ తరువాయి

తెలంగాణ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం అవుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని మల్లికా కన్వెన్షన్ లో కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రధాన్, బండి సంజయ్ కుమార్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర కార్యవర్గం పార్టీ సీనియర్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్తులో రాబోయేది బిజెపి ప్రభుత్వమే అని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము వచ్చిన ఐదు నెలల్లోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైంది అన్నారు దానికి నిదర్శనం ఇటీవల జరిగినటువంటి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు భారతీయ జనతా పార్టీ కి అపూర్వమైన విజయాన్ని అందించారని అలాగే ఐదు నెలల్లో 14% నుంచి 35% శాతానికి బిజెపి ఓటు షేర్ ను పెంచుకున్నట్లు చెప్పారు. ఏ రాష్ట్రంలోనూ ఏ పార్టీకి ఈ స్థాయిలో ఓటు శాతం పెరగలేదన్నారు. కావున త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని గ్రామపంచాయతీ వార్డు సభ్యుల నుండి మున్సిపాలిటీల వరకు అన్ని స్థానాల్లో బిజెపి కైవసం చేసుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చే దాకా ప్రజల తరఫున పోరాడుతూనే ఉండాలని మరి అదే విధంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం

# అక్టోబరు నాటికి 'కాళేశ్వరం'లో నీటి నిల్వ



అక్షరవిజేత తెలంగాణ బ్యూరో
మొదటి పేజీ తరువాయి

కాళేశ్వరంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో అక్టోబరు లేదా నవంబరు నాటికి పునరుద్ధరణ పనులన్నీ పూర్తి చేసి నీటిని నిల్వ చేసేలా చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ నిర్ణయించింది. ఈ క్రమంలో నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) నుంచి పూర్తి స్థాయి కార్యాచరణ ప్రణాళికను తీసుకునేందుకు వారం రోజుల్లో దిల్లీకి వెళ్లాలని ఆ శాఖ అధికారులు నిర్ణయించారు. ఈ బ్యారేజీల రక్షణ చర్యలు, పునరుద్ధరణ పనులపై శుక్రవారం హైదరాబాద్‌లోని జలసౌధలో ఓఅండ్‌ఎం ఈఎన్సీ నాగేంద్రరావు నేతృత్వంలో సమీక్ష జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. అందిన వివరాల మేరకు.. ఇప్పటికే ఎన్‌డీఎస్‌ఏ అందజేసిన మధ్యంతర నివేదిక, పరిశోధనలకు సంబంధించిన పురోగతిపై చర్చించారు. బ్యారేజీల వద్ద పరీక్షలు నిర్వహిస్తుండగా ఇబ్బందులు వస్తున్నాయని ఇంజినీర్లు తెలిపారు. పరీక్షల సందర్భంగా నిర్మాణాల్లోని ఐరన్ మెటల్‌కు నష్టం వాటిల్లుతున్నట్లు వివరించారు. ఇప్పటి వరకు పూర్తయిన పరీక్షలకు సంబంధించిన నివేదికను సిద్ధం చేయాలని నిర్ణయించారు. సెంట్రల్ సాయిల్ అండ్ మెటీరియల్స్ రీసెర్చ్ స్టేషన్ (సీఎస్‌ఎంఆర్‌ఎస్), సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ (సీడబ్ల్యూపీఆర్‌ఎస్) నిపుణులు క్షేత్రస్థాయిలో పర్యటించి పలు సలహాలు, సూచనలు అందజేశారని నివేదికల రూపకల్పనలో వాటిని పరిగణనలోకి తీసుకోవాలని నిర్ణయించారు. కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ కూడా బ్యారేజీల్లో లోపాలు, పునరుద్ధరణకు సంబంధించి ఎన్‌డీఎస్‌ఏ నుంచి పూర్తి నివేదిక తెప్పించాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వానికి సూచించిన విషయం తెలిసిందే. ఎన్‌డీఎస్‌ఏ కమిటీ ఛైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్‌కు ఈ విషయాన్ని వివరించి నివేదికను వీలైనంత త్వరగా తీసుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులు నిర్ణయించారు.

సాయిల్ అండ్ మెటీరియల్స్ రీసెర్చ్ స్టేషన్ (సీఎస్‌ఎంఆర్‌ఎస్), సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ (సీడబ్ల్యూపీఆర్‌ఎస్) నిపుణులు క్షేత్రస్థాయిలో పర్యటించి పలు సలహాలు, సూచనలు అందజేశారని నివేదికల రూపకల్పనలో వాటిని పరిగణనలోకి తీసుకోవాలని నిర్ణయించారు. కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ కూడా బ్యారేజీల్లో లోపాలు, పునరుద్ధరణకు సంబంధించి ఎన్‌డీఎస్‌ఏ నుంచి పూర్తి నివేదిక తెప్పించాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వానికి సూచించిన విషయం తెలిసిందే. ఎన్‌డీఎస్‌ఏ కమిటీ ఛైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్‌కు ఈ విషయాన్ని వివరించి నివేదికను వీలైనంత త్వరగా తీసుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులు నిర్ణయించారు.

## అండగా నిలిచిన చిన్ననాటిస్నేహితులు.



అక్షర విజేత మందమర్రి
ఒకటవ జూన్ కు చెందిన తోట తిరుపతి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరుకున్న తిరుపతిని చిన్ననాటి స్నేహితులు పరామర్శించి అండగా నిలిచారు. ఎస్ అండ్ పి.సి.లో కాంట్రాక్టు ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్న తోట తిరుపతికి సింగరేణి పాఠశాల 1996-97 ఇంగ్లీషు మీడియం స్నేహితులు 45000 ఆర్థిక సహాయం ఆంధీచి అండగా నిలిచారు. ఈ సందర్భంగా స్నేహితులు దుస అనిల్, తవుటం శ్రీనివాస్, దాసరపు రాజేంద్రప్రసాద్, పుప్పాల తిరుపతి, పల్లెం బద్రి, వి.రాజేంద్రప్రసాద్ లు మాట్లాడుతూ పాఠశాల నుంచే ప్రస్థానం మొదలుపెట్టిన స్నేహితులందరం ఇప్పటికి కలిసే ఉంటున్నాం అని మిత్రులో ఎవ్వరికీ ఎలాంటి కష్టం వచ్చినా మేమున్నాం అంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా గోమారం బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు రాకేష్ రెడ్డి బర్త్డే వేడుకలు



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
ఎమ్మెల్యే సమక్షంలో రాకేష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు
శివంపేట్ మండలం గోమారం గ్రామ బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ గడ్డం రాకేష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సమక్షంలో శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోనీ క్యాంప్ కార్యాలయంలోఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి రాకేష్ రెడ్డి తో కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నయుముద్దీన్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, టిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ సత్యం గౌడ్ రింగుల ప్రసాద్ జడ్పిటిసి బాబ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు..

## రైతుల భరోసానా.. కాంగ్రెస్ భరోసానా..?

### రైతులు లేకుండా కాంగ్రెస్ కార్యకర్తలతో రైతు భరోసా..



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.
రైతు దేశానికి వెన్న ముక్క అంటారు వనపర్తి జిల్లాలో ఏర్పాటు చేసిన రైతు భరోసా కార్యక్రమంలో శుక్రవారం రైతులు లేకుండా కాంగ్రెస్ కార్యకర్తలతో రైతు భరోసా కార్యక్రమం ఏర్పాటు చేసి తీవ్ర విమర్శలకు దారి తీసింది రైతులకు పెట్టుబడి సాయం విషయంలో రైతుల అభిప్రాయ సేకరణలో గందరగోళం. కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన రైతులకే పెట్టుబడి సాయాన్ని అందిస్తామంటూ దానిపై గ్రామస్థాయిలో రైతుల నుంచి అభిప్రాయాలను సేకరించి వారి అభిప్రాయ సూచన మేరకే ప్రభుత్వం నిర్ణయాన్ని ప్రకటిస్తుందంటూ ఈమధ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం వనపర్తి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో స్థానిక ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆధ్వర్యంలో రైతుల నుండి అభిప్రాయ సేకరణ కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతులను బయటే ఉంచి కేవలం కాంగ్రెస్ కార్యకర్తలను ఈ నేపథ్యంలో శుక్రవారం వనపర్తి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో స్థానిక ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆధ్వర్యంలో రైతుల నుండి అభిప్రాయ సేకరణ కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతులను బయటే ఉంచి కేవలం కాంగ్రెస్ కార్యకర్తలను మాత్రమే లోపలికి పిలిచి అభిప్రాయ సేకరణ జరుపుతున్నట్లు ప్రకటించడం గందరగోళానికి దారితీసింది. తమ సమస్యలను అధికారుల దృష్టికి ప్రభుత్వ దృష్టికి చేరవేస్తారని నమ్మకంతో ఉన్న రైతులను బయటే ఉంచడంపై రైతులు పెదవిరుస్తున్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం - వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త పడదాం



అక్షర విజేత సిద్దిపేట
ఫ్రైడే డ్రైడే కార్యక్రమం లో భాగంగా చైర్ పర్సన్ కడవెరుగు మంజుల రాజనర్సు ,కమిషనర్ ప్రసన్నా రాణి, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు ,కౌన్సిలర్ బందారం శ్రీలత రాజు శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని 31%ర%32 వార్డుల యందు పర్యటించి ప్రజలకు అవగాహన కలిగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధులైన మలేరియా,డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. నాసర్ పుర లో పర్యటిస్తూ గృహాల వద్ద ఉన్న హౌజ్ లలోని నిల్వ నీటిని తొలగించారు. వార్డులో బోనాల లక్ష్మి అనే వృద్ధురాలు బయట ఉన్న హౌజ్ ని పరిశుభ్రంగా ఉంచటం గమనించి ఆమెని అభినందించారు. అందరూ ఇలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.గృహాల వద్ద పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు ఉండకుండా చూడాలని,మురికి కాలువలో నీరు నిలవకుండా చెత్తను తొలగించాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. వార్డులో ప్రతి ఇంటికి తిరుగుతూ అవగాహన కల్పించారు. మురికి కాలువలలో దోమల లార్వా వృద్ధి చెందకుండా ఉండుటకు ఆయిల్ బాల్స్ మరియు మురికి కాలువల వద్ద బ్లీచింగ్ పౌడర్ వేయటం జరిగింది.ప్రతిరోజూ ఆర్ పి లు,జావాన్ లు ఇంటింటికీ తిరుగుతూ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి అవగాహన కల్పించాలన్నారు. ఇళ్లలో వాడే కుండీలలోని నీటిని రెండు రోజులకొకసారి మార్చాలని ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచకూడదని, కొబ్బరిబొండాలు,టైర్ లలో నీరు, ప్లాస్టిక్ వంటి వస్తువులు ఇళ్ల పరిసరాల్లో వుంచకుండా చూడాలని సూచించారు. ఎక్కువ కాలం నీరు నిల్వ వలన దోమలు ఉత్పత్తి అయ్యే అవకాశం ఎక్కువగా ఉంది. ఎప్పటికప్పుడు పరిసరాలు శుభ్రం చేసుకోవాలన్నారహరిత శుక్రవారం లో భాగంగా నాసర్ పురలోని ఎర్ర చెరువు కట్ట వద్ద మొక్కలను నాటి వాటికి నీరు పట్టడం జరిగింది. ప్రజలంతా కూడా తమ ఇళ్ళ వద్ద మొక్కలను సంరక్షించుకోవాలని ప్రతి రోజూ ఇంటి ఆవరణలో గల మొక్కలకు నీరు పట్టాలని తెలిపారు. పచ్చని మొక్కలతో కాలుష్యం తగ్గించవచ్చన్నారు.కార్యక్రమంలో మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు , బందారం రాజు మరియు మున్సిపల్ అధికారులు మల్లికార్జున్ ఏ ఎం సి ,ఐలయ్య హరితహారం ,వనిత సానిటరీ ఇన్స్పెక్టర్.ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

# జీ తెలుగు న్యూస్ రిపోర్టర్

### వీడియో గ్రాఫర్లపై పోలీసుల దాడికి నిరసనగా నేలకొండపల్లి జర్నలిస్టులు భారీ నిరసన .




అక్షర విజేత నేలకొండపల్లి
న్యూస్ రిపోర్టర్, వీడియో గ్రాఫర్లపై పోలీసుల దాడికి ఖండన.ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో పెద్ద ఎత్తున నిరసన తెలిపిన జర్నలిస్టులు.జర్నలిస్టులపై దాడి చేసిన సిఐని సస్పెండ్ చేయాలని డిమాండ్.స్థానిక తహసీల్దార్ కు వినతి పత్రం అందించిన జర్నలిస్టులు.హైద్రాబాద్ ఓయూలో జీ తెలుగు న్యూస్ రిపోర్టర్, వీడియో జర్నలిస్టులపై పోలీసుల దాడిని నిరసిస్తూ నేలకొండపల్లిలో జర్నలిస్టులు నిరసన చేపట్టారు. మండల కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన చేసారు. సంఘాలకు అతీతంగా జర్నలిస్టులు తరలివచ్చి నిరసనలో పాల్గొన్నారు. జర్నలిస్టులపై పోలీసుల దాడులు నాశించాలని నినాదాలు చేసారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తున్న జర్నలిస్టులపై పోలీసులు దాడి చేయడం సిగ్గుచేటాని ఆయా సంఘాల నాయకులు తప్పుపట్టారు. జీ తెలుగు న్యూస్ జర్నలిస్టులపై దాడి చేసిన సిఐను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు. ప్రజా పాలన అని ఓ పక్క పాలకులు చ ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తున్న జర్నలిస్టులపై పోలీసులు దాడి చేయడం సిగ్గుచేటాని ఆయా సంఘాల నాయకులు తప్పుపట్టారు. జీ తెలుగు న్యూస్ జర్నలిస్టులపై దాడి చేసిన సిఐను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు. ప్రజా పాలన అని ఓ పక్క పాలకులు చెబుతుంటె పోలీసుల వైఖరి అందుకు విరుద్దంగా ఉందని ఇలాంటి చర్యల పట్ల పాలకులు కూడా స్పందించాలని కోరారు. అనంతరం తహసీల్దార్ కు వినతి పత్రం అందించారు. ఉన్నతాధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళుతానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా సహాయ కార్యదర్శి పోలంపల్లి నాగేశ్వరరావు, జీ న్యూస్ రిపోర్టర్ మోర సైదులు, నాగి రెడ్డి నరసింహ రావు, దాన కర్ణ, ఉపేందర్, శ్రీనివాస రెడ్డి,అచ్యుత రామ రావు, శ్రావణ్, నాగరాజు ,ఆంజనేయులు, నారాయణ, వడ్లమూడి వెంకటేశ్వర్లు, దేగల వెంకటేశ్వర్లు, శివాజీ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ లు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



అక్షర విజేత సిద్దిపేట
సిద్దిపేట పట్టణంలోని భారత్ నగర్ లో దోమ కాటు వలన డెంగ్యూ రావడంతో చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు ,కమిషనర్ ప్రసన్న రాణి వారి ఇంటికి వెళ్లడం జరిగింది. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇంట్లో నివాసుతులకు పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం వారి ఇంటి పరిసరాల 200 పారా మీటర్ ల వరకు దోమల నివారణకై మురికి కాలవలో టీమో పాస్ పిచికారి చేయించి , బ్లీచింగ్ వేపించడం జరిగింది. శ్రీరామ రిఫ్రిజరేటషన్ వారు బయట వాషింగ్ మిషన్ లు ఉంచటం వలన వర్షపు నీరు నిల్వ అవుతాయని వెంటనే వాటిని తొలగింపచేశారు. కార్యక్రమంలో అధికారులు వనిత (సానిటరీ ఇన్స్పెక్టర్),జవాన్ తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ని కలిసిన ఎల్కూరు గ్రామ నాయకులు



అక్షర విజేత మల్దకల్:
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం ఎలుకూరు గ్రామ ప్రజలు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ని కలిసిన ఎల్కూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జెడ్పీటీసీ భాస్కర్ , మాజీ సర్పంచ్ ఆంజనేయులు , బుగ్గ రెడ్డి, పోతినేని నారాయణా, పోతినెని కృష్ణ , మునెప్ప, దొడ్డి తిమ్మప్ప, బండ సవరి,తిమ్మన్న, రత్నం, శేఖర్, అమ్రతి కృష్ణ, ఆర్ అంజెనేయులు, ఎర్రన్న,అర్ విజయ్, లింగన్న, పి కార్తిక్, పి విజయ్, రాంకుమార్, రంజిత్ పి గొకరన్న,

## ప్రస్తుత గద్వాల్ నియోజకవర్గ రాజకీయం మీద: షేక్ జమాల్ విశ్లేషణ



అక్షర విజేత గద్వాల్ బ్యూరో
గద్వాల్ నియోజకవర్గంలో రాజకీయం అనేది చాలా కష్టమైనది.బీసీ వాదం మాకి కావాలి అని చెప్పేవాళ్లు కులాలుగా విడిపోయారు
ఒక వర్గం కురువ సామాజిక వర్గం మరో వర్గం వాల్మీక సామాజిక వర్గం అందరూ మాకీ సోదరులే అని నమ్మడం లేదు.ఎందుకిలా జరుగుతున్నది ఒకసారి ఆలోచించండి గద్వాల్ ప్రజల్లారా.
రాబోయే కాలంలో బిసి వాదం ఉండాలా.వద్దా.ఆలోచించి ఒక నిర్ణయానికి రావాలి. పెద్ద సామాజిక వర్గం ఎన్నో సంవత్సరాల నుంచి గద్వాల్ ని ఏలుతున్న సామాజిక వర్గం అనుగుణంగా ఉండాలని ఉంటే ఉండండి.దీన్ని కూడా గద్వాల్ ప్రజలారా ఆలోచించుకోండి.బీసీ వాదం కావాలా. లేదా బిజెపి తరఫునుంచి మతవాదం కావాలా.లేదా రెడ్డి వాదం కావాలా.ఇలాంటి ఎన్నో రకాల గా ఉన్న వాదాలు మీ ముందు ఉన్నది. జరా గమనించండి.ఎందుకు ఇదే నేను చెబుతున్నాను అంటే మన లోపల మనమే కొట్లాటలు చేసుకోవడం వల్ల బిసి వదం ఉండదు, కురువ సామాజిక వాదం ఉండదు, వాల్మీకి సామాజిక వాదం ఉండదు, ఎస్సీ సామాజిక వాదము ఉండదు చివరికి ముస్లిం సామాజిక కూడా ఉండదు అని గమనించాలి.కొన్ని దుష్ట శక్తులు పన్నాగంతో పనిచేస్తున్నారు

# ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం అందజేసిన....



అక్షర విజేత గద్వాల్ బ్యూరో
మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత తిరుపతయ్య.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని హైదరాబాద్ సచివాలయంలో మాజీ జెడ్పి చైర్ పర్సన్, గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరిత తిరుపతయ్య నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవితో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి ముఖ్యమంత్రి కి పుష్పగుచ్చం శాలువాతో సన్మానించడం జరిగింది. పలు గద్వాల అభివృద్ధి అంశాలపై ముఖ్యమంత్రి తో చర్చించి, వినతిపత్రం అందజేసినారు.గద్వాల నియోజకవర్గంలోని పలు పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, ప్రాజెక్ట్ లక్కై,ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు...వీరి వెంట గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గట్టు కృష్ణమూర్తి,డి.ఆర్.శ్రీధర్ తదితరులు ఉన్నారు

## గద్వాల్ నియోజకవర్గంలో బోయలను ఎమ్మెల్యేగా చూడాలనుకుంటే ఈసారి మల్దకల్ మండల వాసులకు అవకాశం ఇచ్చి గెలిపించాలి.



అక్షర విజేత మల్దకల్
వచ్చే2028-29 సంవత్సరాలలో జరిగే ఎమ్మెల్యే ఎన్నికలలో మల్దకల్ మండల వాసి అయిన వాల్మీకులలో ఎవరినైనా సరే బోయ కులానికి చెందిన వాళ్లను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఒక వాల్మీకిగా ఎల్కూర్ రంగన్న గా డిమాండ్ చేస్తున్నాను.మన నాన్నల కాలంలో గట్టు మండలం నుంచి మన గట్టు భీముడి ని ఎమ్మెల్యేగా ఎన్నుకున్నాము.ఈసారి ఇతర మండలం వాళ్లకు బోయలకు ఎమ్మెల్యేగా వాల్మీకి అభ్యర్థిగా అవకాశం ఇచ్చి మల్దకల్ మండలంలోని మంచి సేవకుడినీ వాల్మీకి బిడ్డను ఎమ్మెల్యేగా గెలిపించాలని గట్టు మండలం, కేటి దొడ్డి మండలం ,ధరూరు మండలం, గద్వాల్ మండలం,గద్వాల్ నియోజకవర్గ ప్రజలందరినీ విన్నపించుకుంటున్నాను.రెడ్లను మాత్రం విమర్శిస్తున్నాం ఒకే కులానికి,ఒకే వర్గానికి చెందిన వాళ్లను పదేపదే ఎంఎల్ఏ గా గెలిపిస్తున్నామని మరి బోయలకు విమర్శ లేదా ఒకే మండలానికి చెందిన ఒకే కుటుంబంలోని బంధుమిత్రులనే వాల్మీకులను ఎమ్మెల్యేగా గెలిపించాలా ఇతర మండలం వాళ్లకు అవకాశం ఇస్తే బాగుంటుంది కదా ఇతర మండలంలోని బోయ వ్యక్తిని బోయ వాల్మీకి నుండి ఎమ్మెల్యేగా గెలిపిస్తే బాగుంటుంది కదా. ఏ పుట్టలో ఏ పాముందో ఎవరికి తెలియదు అన్నట్టుగా ఇతర బోయ వ్యక్తిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి చేసే ఆలోచనలు మెరుగుపడతాయేమో అని నా యొక్క చిన్ని మనవి మల్దకల్ మండలం ఎలుకూరు రంగన్నఎమ్మెల్యేగా గెలిపించాలని ఒక వాల్మీకిగా ఎల్కూర్ రంగన్న గా డిమాండ్ చేస్తున్నాను.మన నాన్నల కాలంలో గట్టు మండలం నుంచి మన గట్టు భీముడి ని ఎమ్మెల్యేగా ఎన్నుకున్నాము.ఈసారి ఇతర మండలం వాళ్లకు బోయలకు ఎమ్మెల్యేగా వాల్మీకి అభ్యర్థిగా అవకాశం ఇచ్చి మల్దకల్ మండలంలోని మంచి సేవకుడినీ వాల్మీకి బిడ్డను ఎమ్మెల్యేగా గెలిపించాలని గట్టు మండలం, కేటి దొడ్డి మండలం ,ధరూరు మండలం, గద్వాల్ మండలం,గద్వాల్ నియోజకవర్గ ప్రజలందరినీ విన్నపించుకుంటున్నాను.రెడ్లను మాత్రం విమర్శిస్తున్నాం ఒకే కులానికి,ఒకే వర్గానికి చెందిన వాళ్లను పదేపదే ఎంఎల్ఏ గా గెలిపిస్తున్నామని మరి బోయలకు విమర్శ లేదా ఒకే మండలానికి చెందిన ఒకే కుటుంబంలోని బంధుమిత్రులనే వాల్మీకులను ఎమ్మెల్యేగా గెలిపించాలా ఇతర మండలం వాళ్లకు అవకాశం ఇస్తే బాగుంటుంది కదా ఇతర మండలంలోని బోయ వ్యక్తిని బోయ వాల్మీకి నుండి ఎమ్మెల్యేగా గెలిపిస్తే బాగుంటుంది కదా. ఏ పుట్టలో ఏ పాముందో ఎవరికి తెలియదు అన్నట్టుగా ఇతర బోయ వ్యక్తిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి చేసే ఆలోచనలు మెరుగుపడతాయేమో అని నా యొక్క చిన్ని మనవి మల్దకల్ మండలం ఎలుకూరు రంగన్న

# వ్యక్తులపై ఇనుపరాడ్లతో దాడి

అక్షర విజేత బనగానపల్లె
నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణంలోని సజ్జాత్ హుస్సేన్, అస్సాన్లపై పట్టణానికి చెందిన ఫిరోజ్, రో నాకలి మజా హార్లు ఇనుప రాడ్లతో కొట్టుకున్నారు. సీఐ గంటా సుబ్బారావు మాట్లాడుతూ గురువారం రాత్రి 7 గంటలకు ఆస్థానంలో నమాజు ముగించుకుని బయటకి వస్తుండగా వారిపై ఇనప రాడ్లతో దాడి చేశారన్నారు. సజ్జాద్ హుస్సేన్ తీవ్రంగా గాయపడడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టమన్నారు.

**సజ్జత్ హుస్సేనును పరామర్శించిన నవాబు వంశీయులు**

ప్రభుత్వ వైద్యశాల లో చికిత్స పొందుతున్న సయ్యద్ సజ్జాత్ హుస్సేన్ ను నవాబు వంశీయులు మీరు పజిల్ అలీఖాన్ పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ సయ్యద్ సజాత్ హుస్సేన్ పై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు.

# నిరుపేద మహిళకు ఎస్పీ ఆర్థికసాయం



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ డీవి శ్రీనివాసరావు ఐపీఎస్ వాంకిడి పోలీస్ స్టేషన్ పరిధిలో గల తొక్కిగుడా గ్రామానికి చెందిన రాజక్క అనే మహిళకు ఆర్థిక సహాయం కింద 5,000/- రూపాయలు, నెలకు సరిపడా నిత్యవసర సరుకులు మరియు దుస్తులు పంపిణీ చేయడం జరిగింది రాజక్కకు గతంలో జంతువుల కోసం అమర్చిన కరెంటు వైర్లు తగిలి కిందపడడం చేత చూపు కోల్పోవడం జరిగింది ఆమెను వాంకిడి ఎస్ఐ దొలకాసి సాగర్ ఆమె పరిస్థితి చూసి చలించి పలుమార్లు తన సొంత ఖర్చులతో హైదరాబాదులోని ఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్ లో చూపించి కంటికి రెండు ఆపరేషన్లు చేపించి ఆమెకు చూపు తిరిగి రప్పించడంలో కీలకపాత్ర పోషించారు ఆమె యొక్క దయనీయ పరిస్థితిని చూసి ఎస్సై దొలకాసి సాగర్ , సిఐ శ్రీనివాస్ మరియు డీఎస్పీ సదయ్య ఎస్ పి శ్రీ డివి శ్రీనివాస్ ఐపిఎస్ చే ఆమెకు ఈరోజు నిత్యవసర వస్తువులు మరియు దుస్తులు అందివ్వడం జరిగింది. ఆమెకు చూపు తిరిగి తెప్పించడంలో కీలక పాత్ర పోషించిన ఎస్ఐ దొలకాసి సాగర్ సిఐ శ్రీనివాస్ ఎస్పీ అభినందించారు

# బిజెపి ఎల్ పి సమావేశంలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : బిజెపి ఎల్ పి సమావేశం హైదరాబాద్ లోని తెలంగాణ సచివాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు ఈ నెల 24 నుండి జరగనుండటంతో బిజెపి ఎల్ పి ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి అధ్యక్షతన, సీనియర్ లీడర్ రాజసింగ్ ఆధ్వర్యంలో బిజెపి తెలంగాణ శాసనసభ్యులు సమావేశామయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అధికారంలోకి అనేక 420 హామీలు గ్యారంటీలు ఇచ్చి ఇప్పటివరకు ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా కాంగ్రెస్ మొండి వైఖరిని అసెంబ్లీ లో ప్రశ్నించాలన్నారు. ఇప్పటివరకు బిజెపి ఎమ్మెల్యేల నియోజకవర్గలలో అభివృద్ధికి ఒక్కరూపాయి కూడా కేటాయించని రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ సర్కార్ ను అసెంబ్లీ సాక్షిగా నిలదీసే విధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందే నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదం తో అలాంటిది కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే జాబ్ క్యాలండర్ వేసి నియామకాలు చేపడతానని ఇప్పటివరకు జాబ్ క్యాలండర్ నియామకాల గురించి, రైతన్నలకు ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ?2 లక్షల వరకు రుణమాఫీ, ఎకరానికి ?15,000 పెట్టుబడి సాయం, కౌలు రైతులకు ?15,000 ఆర్థిక సాయం, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి ?12,000 ఆర్థిక సహకారం అందిస్తామని, రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇస్తామని శాసనసభ ఎన్నికల సమయంలో చెప్పి అధికారంలోకి వచ్చి, 7 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ నిర్లక్ష్య వైఖరిని ప్రశ్నిచే విధంగా, రేవంత్ సర్కార్ ఎడునెలలలో చేసిన అవినీతి, గత ప్రభుత్వం కెసిఆర్ తో దోస్తిని బట్టబయలు చేసేవిధంగా,రాష్ట్రంలో ప్రశ్నించే వారిపై నిర్భంధలు అక్రమ కేసులు గాడి తప్పిన పోలీస్ వ్యవస్థ వంటి అంశాలు ప్రజా సమస్యలు అసెంబ్లీలో లేవనేత్తి రేవంత్ సర్కార్ ప్రజావ్యతిరేక విధానాలను ఎండాకట్టే విధంగా పలు అంశాల పైన చర్చించడం జరిగిందని ధన్ పాల్ తెలిపారు.

# తొట్లే,నామకరణం మహోత్సవంలో పాల్గొన్న....



అక్షర విజేత గద్వాల్ బ్యూరో
మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ.మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్.జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కే.ఎస్.ఫంక్షన్ హాలో జరిగిన పెదొడ్డి రామకృష్ణ కుమార్తె కుమారుడి తొట్లే,నామకరణ మహోత్సవ కార్యక్రమంలో లిమాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ.. మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్హాజరైనారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, అమరావాయి కృష్ణారెడ్డి, తుమ్మల నర్సింహులు, డిటిడిసి నర్సింహులు, భాస్కర్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్,అల్వాల రాజశేఖర్ రెడ్డి, నాగేంద్ర యాదవ్, మహేష్, నాగరాజు, టి ఎన్ ఆర్ జగదీష్, బిల్డర్ రామకృష్ణ,డి.ఆర్.శ్రీధర్,కుర్వ శ్రీనివాసులు, రంజిత్, ఆనంద్ గౌడ్,కొటేష్,బోయ శ్రీనివాసులు, సద్దనోంపల్లి గోపాల్,కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి,దడవాయి నర్సింహులు,కృష్ణయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## గద్వాల ఎమ్మెల్యే గారిని సన్మానించిన,24వ,వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు....



అక్షర విజేత గద్వాల్ బ్యూరో
గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ లో చేరిన సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి 24వ,వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది24వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ మాట్లాడుతూ గద్వాల జిల్లా అభివృద్ధి కై పాటుపడాలని, గద్వాల నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడిపేందుకు ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యే ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ వి ఆర్ రాజు యాదవ్, ప్రీతం, గోపాల్, కొత్తపల్లి ఆంజనేయులు మధు, నెమలి కంటి రామాంజనేయులు, మురళి, వేణుగోపాల్, కొత్త గణేష్, షాశా, మోహన్ యాదవ్ అన్వర్, కేశవులు, నర్సింలు, మక్బుల్, జమ్మన్న, రఘు, నర్సింలు, జగదీష్, రఘునాథ్, యూసఫ్, ఆకుల రాము తదితరులు ఉన్నారు

## కాగజ్ నగర్లో పేర్టీలైజర్ షాపులను తనిఖీ చేసిన కలెక్టర్



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ఫెర్టిలైజర్ షాపులపై శుక్రవారం జిల్లా కలెక్టర్ వేంకటేష్ ధొత్రే, అదనపు కలెక్టర్ దీపక్‌తివారీలు ఆకస్మిక తణిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాలడీలర్లు, దళారులు విత్తనాలను ఎక్కువ ధరకు విక్రయిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.యూరియా, డీఏపీ, పత్తి విత్తనాలు రైతులకుఅందుబాటులో ఉండేలా చూడాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
శనివారం జూలై 13,2024



## గజ్వేల్ లో సిఐ సైదా,ట్రాఫిక్ సిఐ మురళి, పోలీసులతో స్పెషల్ డ్రైవ్ నిర్వహణ



అక్షర విజేత గజ్వేల్ :
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ట్రాఫిక్ నిబంధన రోడ్డుపైన అడ్డదిడ్డంగా వాహనాలు, మరియు స్టాండ్లు పెట్టడం వలన ట్రాఫిక్ అంతరాయం జరగడంతో శుక్రవారం గజ్వేల్ సిఐ సైదా, గజ్వేల్ ట్రాఫిక్ మురళి , పోలీస్ సిబ్బందితో కలిసి వ్యాపార సముదాయాలు ముందు అడ్డదిడ్డంగా పెట్టిన సామానులు తీసివేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపారాలు రోడ్ల మీద వారి సామానులు పట్టడం వల్ల వాహన దారులకు ఇబ్బందిగా మారిందని అన్నారు. వ్యాపారస్తులు రోడ్ల మీదికి వారి వస్తువులు ఉంచకూడదు అని సూచించారు.ఎవరైనా వ్యాపారస్తులు రోడ్డుకు అడ్డదిడ్డంగా ఇష్టం వచ్చినట్లు రోడ్డుపైన సామాన్లు పెడితే కేసులు నమోదు చేస్తామనిహెచ్చరించడం జరిగింది. వ్యాపారస్తులందరూ రోడ్డునిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇతర వాహనదారులకు ఇబ్బంది కలిగించే విధంగా సామాన్లు రోడ్డుపై పెడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## కాట్రియాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను ఘనంగా వీడుకోలు సన్మానించారు సమావేశం నిర్వహించారు.



అక్షర విజేత.రామయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఇటీవల సాధారణ బదిలీల్లో భాగంగా వెంకట్ స్వామి, నరేష్, జ్ఞానానందన్ అనే ముగ్గురు ఉపాధ్యాయులు ఇతర ప్రాంతాలకు బదిలీ కావడంతో శుక్రవారం పాఠశాల వద్ద వీడ్కోలు సమావేశం నిర్వహించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. గత కొంతకాలంగా విద్యార్థులతో సన్నిహితంగా ఉండి వారికి విద్య బోధన చేసిన ఉపాధ్యాయుల సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాట్రియాలలో ఘనంగా వనమోత్సవం కార్యక్రమం.

### ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి చెట్లను రక్షించాలని సూచించారు. రామాయంపేట ఏపీఓ శంకర్.



అక్షర విజేత. రామాయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. 75 వ వనమహోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి చెట్లను సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సిహెచ్ శంకర్, జేఈఈ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి,టీఏ స్వాతి, శ్రీనివాస్, ప్రతాప్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీశైలం. రాజు తదితరులు పాల్గొన్నారు. 75 వ వనమహోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి చెట్లను సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సిహెచ్ శంకర్, జేఈఈ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి,టీఏ స్వాతి, శ్రీనివాస్, ప్రతాప్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీశైలం. రాజు తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే రైతు వేదికలు!

- ఈ వేదిక వినియోగంలోఉందా లేదా?
- ప్రాంగణంలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు
- మరుగుదొడ్లు చుట్టూ అదే పరిస్థితి
- అలంకార ప్రాయంగా నీటి కుళాయిలు
- ఊడిపోయి వేలాడుతున్న స్విచ్ బోర్డులు
- భవనానికి పగుళ్లు.. ఊడిపోతున్న ఫ్లాట్ ఫాం ఫ్లేట్లు
- లక్షలు పెట్టి కట్టారు లక్షణంగా వదిలేశారా?
- రైతు సమస్యలపై చర్చించే మందిరాన్ని గాలికి వదిలేశారా అంటూ ప్రజల విసుర్లు







భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:
**రైతులను రారాజులను చేస్తాం.. వారి సంక్షేమానికి చిత్తశుద్ధితో పాటుపడతాం..** అన్నదాతల అభివృద్ధి ప్రధాన లక్ష్యం అంటూ పలు వేదికలపై ప్రజాప్రతినిధులు తీయటి మాటలు తీయటి మాటలు చెప్పడానికి వింటూనే ఉంటాం.. కానీ ఆచరణలో మాత్రం విఫలమవుతున్నారనేది.. ఒకసారి రైతు వేదికల దుస్థితిని చూస్తే తెలుస్తోందని పలువురు వ్యాఖ్యానించడం విమర్శలకు తావిస్తున్న పరిస్థితి నెలకొంది. వ్యవసాయ సీజన్ సందర్భంగా రైతులకు వివిధ పంటలపై అవగాహన కల్పించేందుకు సమస్యలపై చర్చించేందుకు అందుకుగాను ప్రత్యక్షంగా వేదికలు ఉండాలని ఉద్దేశంతో బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతు వేదికల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన విషయం అందరికీ తెలిసిందే. దీనిలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం కేంద్రంలో కూడా పలు ప్రాంతాల్లో రైతు వేదికల నిర్మాణాలు జరిగాయి. మున్సిపల్ పరిధిలోని గంగాబిషన్ ఏరియాలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల కింద 22 లక్షల రూపాయలతో రైతు వేదిక నిర్మాణం చేపట్టి అన్ని సౌకర్యాలతో ముస్తాబు కూడా చేయడం జరిగింది. ముస్తాబైన రైతు వేదికను 2021వ సంవత్సరంలో ఏప్రిల్ 7వ తేదీన అప్పటి బీఆర్ఎస్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ప్రారంభోత్సవం చేశారు. కొన్ని నెలలపాటు వేదిక మందిరంలో రైతులకు సంబంధించిన సమావేశాలు కూడా జరిగినప్పటికీ తర్వాత కాలక్రమేనా సమావేశాలు తగ్గడం మూలంగానే రైతు వేదికల అందం కళ తప్పిందని పలువురు ఆవేదన వ్యక్తం చేయడం గమనార్హం. బిఆర్ఎస్ హయాంలో జరిగిన రైతు వేదికల నిర్మాణం అనతి కాలంలోనే వెలవెల పోయినట్లుగా కొంతమంది రైతులు బహిరంగంగా పేర్కొనడం గమనించాల్సిన విషయం. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ హయాంలోనైనా రైతు వేదికలు అన్నదాతలకు సక్రమంగా ఉపయోగపడే విధంగా చర్యలు చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

**పిచ్చి మొక్కల మధ్య రైతు వేదిక...**
గంగాబిషన్ బస్తీ ఏరియాలో రైతు వేదిక పిచ్చి మొక్కల మధ్య దర్శనం ఇవ్వడం విచారకరం. నాలుగు వైపులా పనికిరాని చెట్లు వెలసి అవి ఏపుగా పెరగడంతో రైతు వేదిక భవనం కళ తప్పినట్లుగా కనిపిస్తోంది. అంతేకాకుండా మరుగుదొడ్ల చుట్టూ కూడా పిచ్చి మొక్కలు పెరిగి కమ్మేస్తున్న పరిస్థితి నెలకొంది. పెరిగిన చెట్లను తొలగించి అన్నదాతలకు రైతు వేదిక ఉపయోగపడే విధంగా చూడాలని ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

వేలాడుతున్న విద్యుత్ స్విచ్ బోర్డులు...
రైతు వేదిక మందిరానికి అమర్చిన విద్యుత్ వైరింగ్ ప్రమాదకరంగా మారడంతో పాటు స్విచ్ బోర్డులు ఊడిపోయి వేలాడుతున్నాయి. మంచినీటి బోరుకు సంబంధించిన సర్వీస్ వైర్ సైతం కిందనే పరచడం వల్ల ప్రమాదం పొంచి ఉన్నది. అధికారులు వెంటనే స్పందించి వేలాడి కనబడుతున్న స్విచ్ బోర్డులకు మరమ్మత్తులు చేయాలని పలువురు కోరుతున్నారు.

అలంకార ప్రాయంగా నీటి కుళాయిలు..
రైతు వేదిక ఆవరణలో నీటి వసతి కల్పించడానికి ప్రత్యేకంగా కరెంటు బోరు వేయడం జరిగింది. ఈ బోర్ తో పాటుగా నీటి కులాయిలను సైతం ఏర్పాటు చేశారు. ఈ కుళాయిలు సరిగా వినియోగంలోకి లేకపోవడం వల్ల వెలవెల పోవడంతో పాటు మరమ్మతులకు గురై అవకాశం లేకపోలేదు.

**పర్యవేక్షణ లేకపోవడమేనా..!**
లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన రైతు వేదిక భవనంపై పర్యవేక్షణ లేకపోవడం వల్లనే అద్వాన స్థితికి దారి తీసినట్లుగా కనబడుతుందని పలువురు పేర్కొంటున్నారు. అధికారుల పర్యవేక్షణ నిరంతరంగా ఉంటే రైతు వేదికలు అందంగా కనబడతాయని మహిళ రైతులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అద్వానంగా ఉన్న రైతు వేదికలను మెరుగుపరిచే విధంగా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

రైతు వేదికలపై పర్యవేక్షణ తప్పనిసరి...
రైతులకు అన్ని రకాలుగా ఉపయోగపడే రైతు వేదికలు ఏర్పాటు చేయడం హర్షణీయమని అయితే అట్టి వేదిక భవనాలపై నిరంతర పర్యవేక్షణ ఉంటే కళకళలాడుతాయని సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు తెలిపారు. అపరిశుభ్రంగా ఉన్న రైతు వేదికలను వ్యవసాయ శాఖ అధికారులు శుభ్రం చేయించాలని కోరారు. త్వరలో రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం కల్పించేందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కృషి చేస్తున్నారని తెలిపారు. రైతుల సంక్షేమానికి వ్యవసాయ శాఖ అధికారులు కృషి చేయాలని సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు పేర్కొన్నారు.

శుభ్రం చేయిస్తాం

# భార్య, కొడుకులు భయబ్రాంతులకు గురి చేస్తున్నారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన తండ్రి




అక్షర విజేత పిట్లం.
కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని పిట్లం గ్రామానికి చెందిన మంచి రవి తన భార్య కోడుకులు భయబ్రాంతులకు గురి చేస్తున్నారని శుక్రవారం పిట్లం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మంచి రవి విలేఖర్లతో మాట్లాడుతూ తనకు 1993 సంవత్సరంలో లింగం పేట్ మండల కేంద్రంకు చెందిన రోజాతో వివాహం జరిగిందన్నారు. మాకు ఇద్దరు సంతానం (ఇద్దరు కుమారులు) కలదు. నా భార్యకు నాకు మధ్య తరచు గొడవలు అవుతుండటంతో ఇద్దరం. 2009లో విడాకులు తీసుకున్నాను. విడాకుల తర్వాతా నాభార్య రోజా ఆమె తల్లి గారి ఇంటి వద్దనే ఉంది. విడాకుల ఆనంతరం పెద్దల సమక్షంలో నా కుమారులను ఎవరి వద్ద ఉంటారని అడగగా నా పెద్ద కుమారుడు తన తల్లి దగ్గర ఉంట అని, నా చిన్న కుమారుడు నా వద్ద ఉంటానని అన్నారు. దీంతో నా పెద్ద కుమారుడు తల్లి అయిన రోజాతో కలిసి లింగంపేట్లో వెళ్లి పోయాడు. చిన్న కుమారుడు నా వద్దే ఉంటాననడంతో నాకున్న 133 గజాల ఇంటి స్థలంకు నేను నా చిన్నజీమారుడుపైన జయింట్ ఎజిస్టర్ చేశాను. ఆ స్థలంలో నా పేరు మీద ఎస్ఐ బ్యాంక్ 12 లక్షల గృహ రుణం తీసుకొని మూడు అంతస్తుల ఇంటిని నిర్మించారు. 2018లో నా పెద్దకుమారుడు పెల్లంకు పట్టు గా చిన్న కుమారుడిని లింగంపేటకు తీసుకేళ్లాడు. 4 సంవత్సరాల పాటు అక్కడే ఉంచుకొని నా చిన్నకుమారుడికి మయమబాలు చెప్పి నేనే పట్టంలో లేని సమయంలో అక్రమంగా దౌర్జన్యంగా నా ఇంట్లోకి ప్రవేశించారు. 2003లో నా భార్య సుమారులతో నాకు ప్రాణహాని ఉందని 100 డయలు కాల్ చేశాను. పోలీసులు వచ్చి సర్ది చెప్పారు. జిల్లా ఎన్ని గారికి పిర్యాదు చేశాను. దీంతో నాకు నా భార్య, పిల్లలకు బాన్సువాడ సిఐ సార్ కౌన్సిలింగ్ ఇచ్చారు. అయితే వారి తీరు మారడం లేదు. ప్రస్తుతం నా భార్య ఇద్దరు కుమారులు నన్ను నా ఇంటి నుండి వేళ్లి పోమ్మన వంటి వంపేస్తామని అంది బేదిరిస్తున్నారు. వారు మానసిక ప్రశాంతతో లేకుండా బేస్తూ, నున్ను భయ బ్రాంతులకు గురి చేస్తున్నారు కావును నా భార్య కుమారులను పిలిపించి నా ఇంటిని నా పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించి నారు తగు న్యాయం చేయాలని పిట్లం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చెయ్యడం జరిగిందన్నారు.




## ప్రగతి ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.




అక్షర విజేత.రామయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో భేటీ బచావో, భేటీ పడావో, కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళ శ్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాల్యవివాహాలు, ఫోక్సో చట్టం, పై మహిళలకు అవగాహన కల్పించారు.

## రామాయంపేట సాంఘిక సంక్షేమ గురుగ పాఠశాలలో మండల వైద్యాధికారి డాక్టర్ హరి ప్రియ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.



అక్షర విజేత. రామయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మండల వైద్యాధికారి డాక్టర్ హరిప్రియ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గురువారం విద్యార్థులను ఎలుకలు కరిచిన విషయం వెలుగులోకి రావడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎలుకలు కరిచిన విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

## ప్రభుత్వ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి ప్రకటన విడుదల



అక్షరవిజేత,శ్రీశైలం ప్రాజెక్ట్ :
సున్నిపెంట డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు ప్రకటన విడుదల చేసినట్టు ప్రిన్సిపాల్ డా. బుచ్చయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బుచ్చయ్య మాట్లాడుతూ కళాశాల కమిషనర్ ఆదేశాల మేరకు ఈనెల 20వ తేదీ వరకు కళాశాల ప్రవేశపు గడువు పొడిగించినట్లు తెలిపారు. బి.ఎ, బీకాం కంప్యూటర్స్, బి.యస్.సి కోర్సులు నిర్వహిస్తున్నారు. ఈ కోర్సులలో ప్రవేశం పొందటానికి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండవలెను. ప్రిన్సిపాల్ బుచ్చయ్య మాట్లాడుతూ కళాశాల కమిషనర్ ఆదేశాల మేరకు ఈనెల 20వ తేదీ వరకు కళాశాల ప్రవేశపు గడువు పొడిగించినట్లు తెలిపారు. బి.ఎ, బీకాం కంప్యూటర్స్, బి.యస్.సి కోర్సులు నిర్వహిస్తున్నారు. ఈ కోర్సులలో ప్రవేశం పొందటానికి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండవలెను. ఈ సంవత్సరం నూతనంగా ప్రవేశపెట్టిన బి.యస్.సి వృక్షశాస్త్రం ప్రవేశపెట్టారు కావున విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 20వ తేదీ వరకు తమ పేరును నమోదు చేసుకోనవలసినదిగా వారు కోరారు.నూతనంగా ప్రవేశపెట్టిన బి.యస్.సి వృక్షశాస్త్రం ప్రవేశపెట్టారు కావున విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 20వ తేదీ వరకు తమ పేరును నమోదు చేసుకోనవలసినదిగా వారు కోరారు.

# పేదప్రజల సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే .





అక్షర విజేత గద్వాల్ బ్యూరో
గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల మండల వివిధ గ్రామంలోని లో సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.గద్వాల మండలానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు 2,98,500 2 లక్షల 98 వేల 500 రూపాయలు మంజూరైనది గౌరమ్మ సన్నాఫ్ రామాంజనేయులు కు చికిత్సనిమిత్తం 42000 రూపాయల చెక్కును. రాములమ్మ సన్నాఫ్ కిష్టన్న కు చికిత్స నిమిత్తం 40500 రూపాయల చెక్కును. ఈదప్ప సన్నాఫ్ బుచ్చన్న కు చికిత్స నిమిత్తం 34000 రూపాయల చెక్కును. ఆనంద్ సన్నాఫ్ గోవిందు కు చికిత్స నిమిత్తం 20000 రూపాయల చెక్కును. గోకరమ్మ సన్నాఫ్ సవరన్న కు చికిత్స నిమిత్తం 19500 రూపాయల చెక్కును. గోకర్ బీ సన్నాఫ్ హుస్సేన్ కు చికిత్స నిమిత్తం 19500 రూపాయల చెక్కును. మునిస్వామి సన్నాఫ్ ఏళ్ళప్ప కు చికిత్స నిమిత్తం 18000 రూపాయల చెక్కును. గోవిందమ్మ సన్నాఫ్ పెద్ద వెంగన్న కు చికిత్స నిమిత్తం 17000 రూపాయల చెక్కును. నాగరాజు సన్నాఫ్ బుచ్చన్న కు చికిత్స నిమిత్తం 15000 రూపాయల చెక్కును. జ్యోతి వెంకట్రమి రెడ్డి కు చికిత్స నిమిత్తం 15000 రూపాయల చెక్కును. శ్రీనివాసులు సన్నాఫ్ బోడెన్న కు చికిత్స నిమిత్తం 14500 రూపాయల చెక్కును. శారదమ్మ సన్నాఫ్ సత్యా రెడ్డి కు చికిత్స నిమిత్తం 12000 రూపాయల చెక్కును. చిన్న నర్సింహులు సన్నాఫ్ బీసన్న కు చికిత్స నిమిత్తం 12000 రూపాయల చెక్కును.మాస్టర్ సోమ శేఖర్ సన్నాఫ్ రాముడు కు చికిత్నిమిత్తం 10500 రూపాయల చెక్కును.జమ్మన్న సన్నాఫ్ లక్మన్న కు చికిత్స నిమిత్తం 9000 రూపాయల చెక్కునుఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి రమేష్ నాయుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపీ రెడ్డి, నరసింహారెడ్డి, అశోక్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, రాధాకృష్ణ రెడ్డి, నీళేశ్వలే రెడ్డి, సత్యనారాయణ, మన్యం స్వామి, కేశవరెడ్డి, బాల కృష్ణా రెడ్డి, బాబు రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, గోపాల్ , పూడూరు చిన్నయ్య, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతల అభిప్రాయాల మేరకే రైతు భరోసా

## తుది నిర్ణయం తీసుకోనున్న రాష్ట్ర ప్రభుత్వం






అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని పంటసహాయం ఏ విధంగా చేస్తే బాగుంటుంది అనే అభిప్రాయం స్వయంగా రైతుల నుండి తీసుకోడానికి క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు రైతుల ముందుకు వచ్చారని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

క్యాబినెట్ సబ్ కమిటీ రైతు భరోసా అభిప్రాయ సేకరణలో భాగంగా శుక్రవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రైతులతో వనపర్తి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో వర్క్ షాప్ నిర్వహించారు.కార్యక్రమానికి కమిటీ సభ్యులైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తోపాటు రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పర్యాటక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు, ఉమ్మడి జిల్లా శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్లతో హాజరయ్యారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికినీ వ్యవసాయ రంగాన్ని, చిన్న, సన్నకారు రైతులను కాపాడుకునేందుకు, రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి కృషి చేస్తుందన్నారు. అయితే ఇది రైతు ప్రభుత్వం కాబట్టి రైతు భరోసా కార్యక్రమాన్ని ఏ విధంగా అమలు చేయాలి, ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలి కౌలు రైతులకు ఏ విధంగా న్యాయం చేయాలి అనే విషయాలను రైతుల ద్వారా అభిప్రాయం స్వీకరించి, శాసన సభలో పెట్టి అందరి ఆమోదంతో విధివిధానాలు ఖరారు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వనరులు, సంపదను ప్రజా సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి వినియోగిస్తామని, ప్రజలు, రైతులు ప్రత్యక్షంగా, పరోక్షంగా తమ కష్టార్జితం నుంచి చెల్లించిన పన్ను, వివిధ రంగాల ద్వారా ప్రభుత్వానికి సమకూర్చిన ఆదాయం ద్వారా ప్రజల కష్టానికి న్యాయం చేస్తామని అన్నారు. రైతు భరోసా పథకం ద్వారా రైతు సంక్షేమం కోసం స్పష్టమైన కార్యచరణతో ముందుకు వెళదామని అన్నారు.

రైతు భరోసా పథకంలో రైతులకు లబ్ధి చేకూరే విధంగా రైతులు, శాస్త్రవేత్తలు, వివిధ రంగాలలో నిపుణులు, వివిధ వర్గాల వారి అందరి అభిప్రాయాలు, సూచనలు తీసుకొని రైతు సంక్షేమం దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

ప్రజల ఆలోచనను పరిగణలోకి తీసుకుని రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రజా రంజకంగా పాలన సాగించడం జరుగుతుందని, చిన్న, సన్నకారు రైతులకు ఉపయోగపడే విధంగా రైతు భరోసా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ క్షేత్రంలో కష్టాలకు ఓర్చి, చెమటోడ్చి పంట పండించే రైతుకు ప్రాధాన్యత నివ్వడం జరుగుతుందని తెలిపారు.

ఈ సమావేశంలో పాల్గొన్న మరో కమిటీ సభ్యుడు రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, హౌజింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులను రాజు చేయాలనే చిత్తశుద్ధి తో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ప్రభుత్వం కార్యాచరణ చేపడుతుందన్నారు.

రైతు భరోసాను ఏ విధంగా అమలు చేస్తే బాగుంటుందో రైతులనే అడిగి తెలుసుకునేందుకు, రైతుల అందరి అభిప్రాయానికి అనుగుణంగా రైతు భరోసా పై తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. వంద ఎకరాల భూస్వాములకు, పోరంబోకు, కొండలు, గుట్టలు, లే అవుట్లు అయిన వాటికి సైతం రైతు భరోసా ఇవ్వాల వద్ద అని మీ అభిప్రాయం చెప్పల్సిందిగా రైతులను సూచించారు.

రాష్ట్ర అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడే నాటికి 8 లక్షల కోట్లు అప్పు ఉన్నదని, రైతులకు న్యాయం చేయాలి, రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని అందుకు ఒక నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికను రైతుల అభిప్రాయం మేరకు రూపొందించాలని రైతు భరోసా అభిప్రాయ సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో 10 ఎకరాల కంటే తక్కువ ఉన్న రైతులు 90 శాతం కు పైగా ఉన్నారని వారందరికీ రైతు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా ఎవరైతే ఆర్థికంగా బాగున్నారో అలాంటి రైతులు స్వచ్ఛందంగా రైతుభరోసా వదులుకోవాలని సూచించారు.అనంతరం రైతుల అభిప్రాయాలను మండలాల వారీగా, జిల్లాల వారీగా అడిగి వారి అభిప్రాయాన్ని తెలుసుకున్నారు.ఇందులో అత్యధిక మంది రైతులు ఒక కుటుంబాన్ని ఒక యూనిట్ గా తీసుకొని వాటికి 10 ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలని సూచించారు. కష్టపడి పంట పండించే రైతులకు మాత్రమే రైతు భరోసా ఇవ్వాలి తప్ప వందల ఎకరాలు ఉన్నవారికి, ఇప్పటికే వెంచర్లు అయిన వాటికి, కొండలు, గుట్టలకు, ఇంకం ట్యాక్స్ పరిధిలో ఉన్న వారికి రైతు భరోసా ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు.

కౌలు రైతులకు సైతం రైతు భరోసా ఇవ్వాలని అదే సమయంలో రైతుకు సైతం ఇవ్వాలన్నారు.

సబ్సిడీ పై నాణ్యమైన విత్తనాలు ఎరువులు యంత్రాలు ఇవ్వాలని అదేవిధంగా రైతు భరోసాతో పాటుగా పంటకు అదనంగా బోనస్ చెల్లించాలని కొంతమంది రైతులు కమిటీ దృష్టికి తీసుకువచ్చారు.

మరికొంత మంది రైతులు మాట్లాడుతూ రైతు భరోసా కు బదులుగా పంట గిట్టుబాటు ధరకు అదనంగా బోనస్ చెల్లిస్తే రైతులు వ్యవసాయంపై ఎక్కువ దృష్టి పెడతారని సూచించారు.కమిటీలో రైతులు ఇచ్చిన సలహాలు, సూచనలు శాసన సభలో పెట్టీ చర్చించి, చట్ట సభ ద్వారా తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందనీ కమిటీ సభ్యులు అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ రాష్ట్రానికి కేంద్రం నుండి రావాల్సిన నిధులు తీసుకురావడానికి కృషి చేస్తానని చెప్పారు. ఒక కుటుంబంలో 10 ఎకరాల భూమి ఉన్న రైతుల వరకు రైతు భరోసా ఇవ్వాలని మెజారిటీ రైతులు అభిప్రాయాన్ని తాను గౌరవిస్తున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, నాగర్ కర్నూల్ శాసన సభ్యులు కే. రాజేష్ రెడ్డి, అచ్చంపేట నుండి వంశీకృష్ణ, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, గద్వాల నుండి కృష్ణ మోహన్ రెడ్డి, వ్యవసాయ శాఖ కమిషనర్ రఘునందన్ రావు, మహబూబ్ నగర్ కలెక్టర్లు విజయెందిరా బోయి, వనపర్తి కలెక్టర్ సంచిత్ గంగ్వార్, నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్, నారాయణ పేట కలెక్టర్ సీక్త పట్నాయక్, అదనపు కలెక్టర్లు, రైతులు, రైతు సంఘాల నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు హాజరయ్యారు.

# ఒడిస్సా బయలుదేరిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

## కాట్రియాల గ్రామంలో హెల్త్ క్యాంప్.



అక్షర విజేత.రామయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ రామాయంపేట ఆధ్వర్యంలో ప్రత్యేక హెల్త్ క్యాంప్ నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామస్తులకు రక్త పరీక్షలు నిర్వహించారు, బీపీ,షుగర్,మూత్ర పరీక్షలు నిర్వహించిన అనంతరం హెచ్ఐవి ఎయిడ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎయిడ్స్ వల్ల జరిగే అనర్థాలను వివరిస్తూ వైద్య పరీక్షలు చేసుకోవాలని అవగాహన కల్పించారు.

## కళాశాలల ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఇంటర్ విద్యా అధికారి



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ జిల్లా మాక్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఐలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలను నిజామాబాద్ జిల్లా ఇంటర్ విద్య అధికారి రవి కుమార్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ కళాశాలలలో 2023-24 విద్య సంవత్సరం పరీక్షల ఫలితాలపై సమీక్షించారు. అలాగే 2024-25 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్ల ప్రక్రియ పై సమీక్ష నిర్వహించారు. మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల సంఖ్య ఆశించిన మేరకు లేనందున విద్యార్థుల చేరిక కోసం ఇంకా అధ్యాపకులు, సిబ్బంది ప్రతి గ్రామంలో పదవ తరగతి పాసైన విద్యార్థులను చేర్పించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. అలాగే అధ్యాపకుల పనితీరు, గత విద్యా సంవత్సరంలో విద్యార్థులకు వచ్చిన మార్కులు, పాస్ పర్సెంటేజీలపై ప్రతి అధ్యాపకుని అడిగి తెలుసుకున్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో మరిన్ని మంచి ఫలితాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వ కళాశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, లైబ్రరీలు, ప్రయోగశాలల నిర్వహణ, మూత్రశాలలు, మరుగుదొడ్లు, మంచినీటి వసతి పై ప్రజలకు అవగాహన కలిగించి ఇంటర్ ఉచిత విద్యను పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అందించేందుకు కృషి చేయాలని అన్నారు. అలాగే కళాశాల కార్యాలయ సిబ్బంది పని తీరు పై సమీక్షించారు. ఈ సమావేశాలలో ఐలపూర్ ప్రిన్సిపాల్ లు పెద్ది నారాయణ, మక్లూరు ప్రిన్సిపాల్ గంగారాం, కళాశాలల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఎం నాయకులపై పెట్టిన అక్రమ కేసు నేడు కొట్టివేత



అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
సిపిఎం నాయకులు పై పెట్టిన అక్రమ కేసును శుక్రవారం ఖమ్మం జిల్లా కోర్టు తప్పుడు కేసుగా భావించి కొట్టి వేసింది.
.. గత పదేళ్ల క్రితం సిపిఎం నాయకులు పై తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్లో 26 మంది కార్యకర్తలపై పెట్టిన కేసుకు ఫైనల్ జడ్ మెంట్ ఇచ్చింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వై విక్రమ్ మాట్లాడుతూ ప్రజా పోరాటాలు చేస్తున్న వారిపై అక్రమ కేసులు పెట్టవద్దని పోలీసులకు విజ్ఞప్తి చేశారుగత పదేళ్ల క్రితం సిపిఎం నాయకులు పై తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్లో 26 మంది కార్యకర్తలపై పెట్టిన కేసుకు ఫైనల్ జడ్ మెంట్ ఇచ్చింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వై విక్రమ్ మాట్లాడుతూ ప్రజా పోరాటాలు చేస్తున్న వారిపై అక్రమ కేసులు పెట్టవద్దని పోలీసులకు విజ్ఞప్తి చేశారు

### -మరికొద్ది సేపట్లో ఒడిస్సా సీఎం మోహన్ చరణ్ తో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సమావేశం

### -నైని బొగ్గు గని ప్రారంభం, నిర్వహణకు చర్యలపై ఒడిస్సా సీఎంతో డిప్యూటీ సీఎం భట్టి భేటీ



అక్షర విజేత ఖమ్మం :-
2015లో ఒడిస్సా రాష్ట్రంలోని అంగుల్ జిల్లాలోని నైని బొగ్గు గని సింగరేణి కేటాయించారు.. ఈ బొగ్గు గని ప్రారంభం, సజావుగా నిర్వహణకు సహకరించాల్సిందిగా కోరేందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శుక్రవారం ఉదయం ఒడిశాకు బయలుదేరారు. నైని బొగ్గు గని కేటాయింపు, వివిధ రకాల అనుమతులు, విద్యుత్ ఉత్పత్తి తదితర అంశాలపై ఈరోజు ఒడిస్సా సీఎంతో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చర్చించనున్నారు..

**నైని బొగ్గు గనుక సంబంధించిన సమాచారం**

బొగ్గు మంత్రిత్వ శాఖ, %+శీ×% ఒడిశాలోని అంగుల్ జిల్లాలో నైని బొగ్గు గనిని 2015 సంవత్సరంలో సింగరేణి కొలీరీస్ కంపెనీ లిమిటెడ్ (%ూజజూ%)కి కేటాయించింది. నైని బొగ్గు గని యొక్క గరిష్ట స్థాయి సామర్థ్యం 10 %మీూూ. ూజజూ% 51:49 ఈక్విటీ ప్రాతిపదికన తెలంగాణ ప్రభుత్వం మరియు భారత ప్రభుత్వం సంయుక్తంగా యాజమాన్యంలో ఉంది. ప్రస్తుతం, %ూజజూ% తెలంగాణలో 39 బొగ్గు గనులు మరియు 2 %ఇ 600 వీఔ% పవర్ ప్లాంట్‌ను నిర్వహిస్తోంది. %ూజజూ% దేశంలోని మొత్తం బొగ్గు అవసరాలలో 7.5%ని తీరుస్తోంది.

నైని ప్రాజెక్ట్ గ్రౌండింగ్ కోసం అవసరమైన అన్ని అనుమతులు మరియు అనుమతులు మార్చి 23 నాటికి వచ్చాయి. ఇటీవల, ప్రస్తుత ప్రభుత్వ మద్దతుతో, రాష్ట్ర అటవీ శాఖ వారు 04.07.2024 నాటి లేఖ ప్రకారం అటవీ భూమిని %ూజజూ%కి అప్పగించారు. ఈ విషయంలో తక్షణం చర్యలు తీసుకున్నందుకు తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

నైనీ బొగ్గు గని, పూర్తి సామర్థ్యంతో పనిచేసిన తర్వాత, రాష్ట్ర ఖజానాకు రాయల్టీ, %ణవీఖీ% మరియు ఇతర చట్టబద్ధమైన లెవీలు మొదలైనవాటితో సహా సంవత్సరానికి దాదాపు రూ. 500 కోట్ల ఆదాయం సమకూరుతుంది. నైనీ బొగ్గు గని ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా దాదాపు 1200 మందికి ఉపాధిని కల్పిస్తుంది.

నైని బొగ్గు గనితో పాటు, నైని బొగ్గు గని నుండి ఉత్పత్తి చేయబడిన బొగ్గును సద్వినియోగం చేసుకోవడానికి నైని బొగ్గు గని సమీపంలోని అంగుల్ జిల్లాలో 2 %ఇ% 800 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ (%ుు్రా%)ని కూడా %ూజజూ% నెలకొల్పాలని ప్రతిపాదిస్తోంది. పై పవర్ ప్లాంట్ కోసం %ూజజూ% ప్రీ-ఫీజిబిలిటీ నివేదికను సిద్ధం చేస్తోంది.

విద్యుత్ రంగానికి బొగ్గు సరఫరా చేయడానికి షెడ్యూల్ ప్రకారం నైని బొగ్గు గనిని గ్రౌండింగ్ చేయడానికి %ూజజూ% అన్ని ప్రయత్నాలు చేస్తోంది. అయితే, ముందస్తు పరిష్కారం కోసం ఈ క్రింది సమస్యల పరిష్కారానికి సహకరించాల్సిందిగా కోరుతున్నాం.

1. నైని బొగ్గు గనిలో మైనింగ్ కార్యకలాపాలను ప్రారంభించడానికి మళ్లించిన అటవీ భూమి నుండి చెట్ల గణన మరియు వెలికితీత వేగవంతం చేయడం.
2. %ాాణూాజ% సమావేశాన్ని వీలైనంత త్వరగా నిర్వహించడం కోసం స్థానిక పరిపాలన నుండి మద్దతు మరియు స్థానిక ఆవాసాలతో ఆసక్తికి సంబంధించిన ఏదైనా వైరుధ్యాన్ని నివారించడానికి ప్రాజెక్ట్ డిస్‌ప్లేస్డ్ ఫ్యామిలీస్ (%ూణఖీ%లు) యొక్క %=�代=% ప్యాకేజీని ఖరారు చేయండి. ఇంకా, అనుకూల వాతావరణంలో నైని గనిని సజావుగా నిర్వహించడానికి స్థానిక పరిపాలన మరియు పోలీసు శాఖ నుండి సహాయం కూడా అవసరం.
3. పొందిన ప్రభుత్వం యొక్క మ్యుటేషన్ %�డ% రెవెన్యూ శాఖ ద్వారా %ూజజూ%కు అనుకూలంగా నైని బొగ్గు గనికి సంబంధించిన ప్రైవేట్ భూమి.
4. రోడ్డును బొగ్గు రవాణాకు అనువుగా మార్చడం కోసం %=ఐదీ% డిపార్ట్‌మెంట్ ద్వారా చెండిపాడు-జరపాడు రహదారిని బలోపేతం చేయడం మరియు విస్తరించడం. ఈ ప్రయోజనం కోసం %ూజజూ% డిసెంబర్ 21లో రూ. 35.23 కోట్లను డిపాజిట్ చేసింది.
5. జరగాడ నుండి చెండిపాడు వరకు %ు% లైన్‌ను త్వరగా పూర్తి చేయడం. %ూజజూ% రూ. 9.25 కోట్లు డిపాజిట్ చేసింది. ఈ ప్రయోజనం కోసం అక్టోబర్ 22లో %ుూజూణూ%కి.

మీ కార్యాలయం పై విషయాలను పరిశీలించి, నైని బొగ్గు గనిని త్వరగా ప్రారంభించి సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత వ్యక్తులకు సలహా ఇవ్వగలరు.

# మండల ప్రజలు బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలి

## కల్వకుర్తి నుండి వయా జేపల్లి,చంద్రాయన్ పల్లి,చారకొండ



అక్షరవిజేత,చారకొండ:
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మేలుకోరేప్రభుత్వమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండె వెంకట్ గౌడ్ అన్నారు.శుక్రవారం చారకొండ మండల కేంద్రంలో కల్వకుర్తి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సర్వీస్ చారకొండ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండె వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో అనుచరులతో కలిసి నూతన బస్సును ప్రారంభించారు.చారకొండ మండలానికి రావడానికి బస్సు సౌకర్యం లేక నానా ఇబ్బందులు పడుతూ ప్రైవేటు వాహనాలలో, కొన్ని సందర్భాలలో ఆలస్యమై ప్రయాణాలే చేయలేక చుట్టుపక్కల మండల గ్రామాలు రామాపురం,చంద్రాయన్ పల్లి,గోకారం,ఎర్రవల్లి జేపల్లి,లింగారెడ్డి పల్లి ప్రజలు రైతులు విద్యార్థులు ఇబ్బంది దృష్టిలో ఉంచుకుని మండల కాంగ్రెస్ నాయకులు కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే స్పందించి వెంటనే కల్వకుర్తి డిపో మేనేజర్ కు చరవాణిలో మాట్లాడి సమస్య పరిష్కరించారు.ఈ సందర్భంగా వెంకట్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మేలుకోరే ప్రభుత్వం అని,మండల ప్రజల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని కల్వకుర్తి అచ్చంపేట శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి,డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సహకారాలతో బస్సు వేయించడం జరిగిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలో ఆర్టీసీని బలోపేతం చేయడానికి పల్లెల్లో బస్సులను వేసి ప్రయాణికులు ఆర్టీసీ బస్సులోనే సురక్షితంగా ప్రయాణం చేసే విధంగా ఎందుకు సాగుతుందని అన్నారు.చారకొండ మండలానికి నిత్యం ఏదో ఒక పని మీద ప్రజలు వస్తుంటారని,చారకొండ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉన్నందున చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులు పాఠశాలకు వెళ్లడాని బస్సు సౌకర్యం ఉంటుందని,కనుక మండల ప్రజలు ఆర్టిసి బస్సులోని బస్సు ప్రయాణం చేసి ఆర్టీసీకి సహకరిద్దామని ఈ సందర్భంగా అన్నారు.గ్రామాల మీదుగా మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించిన స్థానిక శాసనసభ్యులకు,ఆర్టీసీ యాజమాన్యానికి వివిధ గ్రామాల ప్రజలు,విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పానుగంటి అంజయ్య,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గణేష్,లక్ష్మణ్,అశోక్, రవి,లక్ష్మీ నారి,అంజయ్య, మండల ప్రజలు, కాంగ్రెస్ మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భీంగల్ మున్సిపాలిటీ స్థలంలో అక్రమ నిర్మాణాలు వెంటనే నిలిపివేయాలి

## . . . తాసిల్దార్ కు, మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేత

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మున్సిపల్ పరిధిలోని 882, సర్వే నంబర్ లోని మున్సిపల్ అసైన్మెంట్ పరిధిలో గల ఆరూరి గుట్ట వద్ద గల అసైన్మెంట్ భూమిలో ఆర్. సి .సి మడి గెల అక్రమ షెడ్డు నిర్మాణాలు వెంటనే నిలిపివేయాలని భీంగల్ స్థానిక తాసిల్దార్ శ్రీలతకు , భీంగల్ మున్సిపల్ కమిషనర్ రామకృష్ణకు భీంగల్ కాంగ్రెస్ నాయకుడు మల్లెల లక్ష్మణ్ వినతి పత్రం అందజేజేశారు. అంతేకాకుండా అక్రమ నిర్మాణాల షెడ్డు పనులను వెంటనే నిలిపివేయాలంటూ జిల్లా కలెక్టర్ కు సైతం వినతిపత్రం కాపీని పంపించారు. మున్సిపల్ కు చెందిన అసైన్మెంట్ భూమిలో అక్రమ నిర్మాణాలు వ్యాపారం కోసం అన్నారు. వెంటనే మున్సిపల్ కు సంబంధించిన అసైన్మెంట్ భూమిలో అక్రమ నిర్మాణ షెడ్డులను గాని, మడిగెల అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపియాలని ఆయన అధికారులకు విన్నవించారు. ఒకవేళ అధికారులు వెంటనే జోక్యం చేసుకొని అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని, లేనియెడల జిల్లా ఉన్నతాఅధికారుల దృష్టికి తీసుకువెళ్తామని, అవసరమైతే ఆందోళనలను కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. ఏదిఏమైనా సంబంధిత తాసిల్దార్, మున్సిపల్ కమిషనర్లు వెంటనే స్పందించి అసైన్మెంట్ భూమిలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణం పనులను వెంటనే నిలిపి వేయాల్సినఅవసరం ఎంతైనా ఉంది. వెంటనే మున్సిపల్ కు సంబంధించిన అసైన్మెంట్ భూమిలో అక్రమ నిర్మాణ షెడ్డులను గాని, మడిగెల అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపియాలని ఆయన అధికారులకు విన్నవించారు. ఒకవేళ అధికారులు వెంటనే జోక్యం చేసుకొని అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని, లేనియెడల జిల్లా ఉన్నతాఅధికారుల దృష్టికి తీసుకువెళ్తామని, అవసరమైతే ఆందోళనలను కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. ఏదిఏమైనా సంబంధిత తాసిల్దార్, మున్సిపల్ కమిషనర్లు వెంటనే స్పందించి అసైన్మెంట్ భూమిలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణం పనులను వెంటనే నిలిపి వేయాల్సినఅవసరం ఎంతైనా ఉంది. గత పాలన మాదిరిగా అధికారులు అక్రమాలకు తావిస్తే, ప్రస్తుత ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని అధికారులను సస్పెండ్ చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయని భీంగల్ మండల వాసులు పేర్కొంటున్నారు.

## ఎస్టి కమిషన్ సభ్యుడికి ఘన స్వాగతం



అక్షర విజేత ఖమ్మం టౌన్ :- జాతీయ ట్రైబల్ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ఖమ్మం పర్యటనకు విచ్చేసిన సందర్భంగా శుక్రవారం ఖమ్మం జిల్లా బిజెపి నేతలు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు ఖమ్మం నగరంలోని ఎన్ఎస్పి గెస్ట్ హౌస్ లో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం పలు జిల్లా సమస్యలను ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, మంద సరస్వతి శ్రీనివాసరావు శ్యామ్ రవి తదితరులు పాల్గొన్నారు

## ఎస్సై శ్రీనివాస్ మృతికి కారణమైన పోలీస్ అధికారులను కఠినంగా శిక్షించాలి...




అక్షర విజేత, మోర్తాడ్ : భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ మృతికి కారణమైన సీ.ఐ. జితేందర్ రెడ్డి, కానిస్టేబుళ్లు సన్యాసినాయుడు, సుభాని శేఖర్లపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు చేపట్టి వీధుల నుండి శాశ్వతంగా తొలగించాలని మోర్తాడ్ మండల దళిత సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఎస్సై శ్రీనివాస్ మృతికి కారణమైన పోలీసు అధికారులను తొలగించాలంటూ మోర్తాడ్ మండల తాసిల్దార్ జి. సత్యనారాయణకు దళిత సంఘ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఎస్సై,శ్రీనివాస్ మృతికి కారణమైన సీ.ఐ.తో పాటు, కానిస్టేబుల్ లను విధుల నుండి తొలగించడమే కాకుండా, మృతి చెందిన ఎస్సై భార్యకు ఉద్యోగం కల్పించాలని, ఎక్స్గ్రేషియా అందించాలని, సాగు భూమి ఇవ్వాలని ముహూర్తాలు మండల దళిత సంఘం నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మల్లూరి రాజారాం, జాంబవచామర్, మామిడి గంగాధర్, బాబురావు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## మానాల మోహన్ రెడ్డిని సన్మానించిన మోర్తాడ్ మండల కాంగ్రెస్ నాయకులు



అక్షర విజేత, మోర్తాడ్ : తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మానాల మోహన్ రెడ్డి బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలం నుండి మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర రాజధాని లోగల మానాలమోహన్ రెడ్డి కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్గా బాధ్యతలు స్వీకరిస్తున్న నేపథ్యంలో మోర్తాడ్ మండల అధ్యక్షులు ముత్యాల రాములు, మోర్తాడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పల అశోక్ ,మోర్తాడ్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు జక్కం అశోక్, సుంకేట్ గ్రామానికి చెందిన సుధీర్, పలువురు మోర్తాడ్ మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ తరలివెళ్లి పూల మాలలు వేసి శాలువలుకప్పి సన్మానించి, అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి అన్ని విధాలుగా సహకరిస్తూ, జిల్లా వ్యాప్తంగా, బాల్కొండ నియోజకవర్గంలో సైతం పార్టీ బలోపేతానికి కృషిచేశారని వారు పేర్కొన్నారు.

## వైద్య విద్యార్థుల సమస్యల పరిష్కారం కై శనివారం రోజు ఛలో సురభి మెడికల్ కాలేజీ. పిలుపునిచ్చిన వివిధ విద్యార్థి యువజన సంఘాలు.



అక్షర విజేత సిద్దిపేట

వైద్య విద్యార్థుల సమస్యల పరిష్కారం కై రేపు ఛలో సురభి మెడికల్ కళాశాల నిర్వహిస్తున్నట్టు పీ.డీ.ఎస్.యు, ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్యుఐ, ఏఐపిఎస్యు, పీవైఎల్,యూత్ కాంగ్రెస్, ఏఐవైఎఫ్ సంఘాల నాయకులు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యు, ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్యుఐ, ఏఐపిఎస్యు, పీవైఎల్,యూత్ కాంగ్రెస్, ఏఐవైఎఫ్ సంఘాల నాయకులు ఎస్.వి.శ్రీకాంత్,మన్నె కుమార్,జెరిపోతుల జనార్ధన్, అజ్మత్,అనిల్, వహబ్ మాట్లాడుతూ మిట్టపల్లి గ్రామంలో ఉన్న సురభి ప్రైవేటు మెడికల్ కళాశాల యాజమాన్యం కాలేజీలో చదువుతున్నా వైద్య విద్యార్థుల వద్ద లక్షల్లో ఫీజులు తీసుకుంటున్నారని ,హాస్టల్లో ఉండే విద్యార్థులకు నాసిరకమైన భోజనం అందిస్తూ ఎంతో మంది విద్యార్థుల అనారోగ్యాలకు కారణం అవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు.నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణ దశలో ఉన్న కళాశాల భవనంలోనే విద్యార్థులకు తరగతులు బోధిస్తున్నారన్నారు. మొన్నటికి మొన్న పదిహేను మంది వైద్య విద్యార్థుల వీరుపెట్టిన కలుషిత ఆహారం తిని ఫుడ్ పాయిజన్ కి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేసారు.సురభి ప్రైవేటు మెడికల్ కళాశాల పై చర్యలు తీసుకోవాలని పదిరోజులుగా ఆందోళనలు చేసి,జిల్లా ఉన్నత అధికారులను కలిసిన ఇప్పటి వరకు సంబంధిత కాలేజీ పై చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు.తక్షణమే కళాశాల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యు, ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్యుఐ, ఏఐపిఎస్యు, పీవైఎల్,యూత్ కాంగ్రెస్, ఏఐవైఎఫ్ సంఘాల నాయకులు సంగెం మధు,ప్రభు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ తాగునీరు అందించడంలో అధికారుల నిర్లక్ష్యం

### . . . మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు ఇందారపు రాజు



అక్షర విజేత, మోర్తాడ్ : ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని జిరాత్ నగర్ కాలనీలో మిషన్ భగీరథ తాగునీరు అందించడంలో అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మార్పీఎస్ నాయకులు ఇందారపు రాజు మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. పట్టణంలోని ఒకటో వార్డులో గత ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ పథకం నీరు నల్లాల ద్వారా ఒకటవ వార్డులో ఏ సమయానికి వస్తుందో, ఎప్పుడు తాగునీరు అందిస్తారో, ఎప్పుడు లీకేజీలు అంటారో, ఎప్పుడు కరెంటు పోయింది అంటారో తెలియక ప్రజలు అయోమాయనికి గురవుతున్నారన్నారు. అధికారులు చెబుతున్నది వాస్తవం కాదని, మిషన్ భగీరథ తాగునీరు అందించక చిత్తశుద్ధి లేకపోవడం వల్లే ఒకటో వార్డులో తాగునీటి ఇబ్బంది నెలకొందని ఆరోపించారు. నీళ్లు సమయానికి రావడం లేదు గానీ మున్సిపల్ నల్ల ట్యాక్స్, ఇల్లు ట్యాక్స్ మాత్రం వసూలు చేస్తున్నారని విమర్శించారు.ఆర్మూర్ మున్సిపల్ సిబ్బందిని అడిగితే "జలాల్పూర్" లో కరెంటు పోయి నప్పుడు ట్యాంకులు నిండడం లేదని, జలాల్పూర్ లో "జనరేటర్ సౌకర్యం" కల్పిస్తే సమయానికి నీరు అందిస్తామని, మున్సిపల్ వాటర్ సెక్షన్ సిబ్బంది చెబుతుండడం, అధికారుల, మున్సిపల్ పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమై ఆయన పేర్కొన్నారు. అలాగే ఒకటో వార్డులో చెడిపోయిన బోర్లను, హ్యాండ్ పంపులను ,రి ఫ్రెషింగ్ చేయించి, ట్యాబ్లు బిగిస్తే నల్లలు రాని సమయంలో మహిళలకు బోర్ పంపులు ద్వారా నీటిని తీసుకునే అవకాశం ఉంది అని ఆయన తెలిపారు.జిరాయత్ మాదిగ కాలనీ మహిళలు కోరుతున్నారు. సరైన సమయానికి నల్ల నీళ్లు రాకపోవడం వల్ల తమ పిల్లల్ని సరైన సమయానికి బడికి పంపలేకపోతున్నామని ఆవేదన కాలనీ మహిళలు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మిషన్ భగీరథ తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించి నూతన ప్రభుత్వంలోనైనా తాగునీరు నిత్యం అందించాలని ఆయన కోరారు. ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ కు , మున్సిపల్ చైర్మన్ లావణ్య శ్రీనివాస్ కి నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, ఎస్సీ కాలనీ మహిళలు ,కాలనీవాసులు పాల్గొన్నారు.

## లక్ష్మాపూర్ గ్రామంలో పోలీసు కళాబృందం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

### సి ఐ వెంకట రాజా గౌడ్ అవగాహన కల్పించారు.




అక్షర విజేత. రామాయంపేట

మెదక్ జిల్లా రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలో పోలీసు కళాబృందం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనలపై సీఐ వెంకట్ రాజా గౌడ్ అవగాహన కల్పించారు. గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తద్వారా దొంగతనాలు నివారించవచ్చని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, నూతనంగా రోడ్డు రవాణా చట్టాలు అమల్లోకి వచ్చాయని ఎవరైనా మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులు జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని, చిన్నపిల్లలకు ఎవరు వాహనాలు ఇవ్వవద్దని అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనంపై వెళ్లేవారు హెల్మెట్ ధరించాలని, కారులో వెళ్లేవారు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. చిన్న చిన్న విషయాలకు దాడులు చేసుకోకుండా సామరస్యంగా పరిష్కరించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రంజిత్ కుమార్ తో పాటు పోలీస్ సిబ్బంది కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహబంధు ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ క్యాంప్




అక్షర విజేత.రామాయంపేట

మెదక్ జిల్లా రామాయంపేట లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహబంధు ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ క్యాంప్ ఏర్పాటు చేశారు. స్థానిక బాలాజీ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన డయాబెటిక్ క్యాంప్లో ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ నిర్వాహకులు మాసుల రామరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రతినిధులు సాగర్, శ్రీనివాసరావు, గంగారం, జగన్నాధ రావు, దామోదర్ రావు, రవీందర్ గౌడ్, దీప్ చంద్ తదితరులు పాల్గొన్నారు

## కిసాన్ నగర్ లో వన మహోత్సవం...



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ మండలంలోని కిసాన్ నగర్ గ్రామంలో బాల్కొండ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గురువారం వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, ప్రభుత్వ ఆదేశాల మేరకు, 75వ,వన మహోత్సవంలో భాగంగా గీత కార్మిక వృత్తి పరిరక్షణ కోసం, గీత కార్మికులకు ఉపాధి కల్పించేందుకు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కు చెందిన వరద కాలువ గట్టుపై 500 ఈత వనాల చెట్లను నాటినట్లు బాల్కొండ ఎక్సైజ్ సీ.ఐ. స్టీవెన్సన్ తెలిపారు. నాటిన ఈత వనాలను గీత కార్మికుల సహకారంతో, ఉపాధి హామీ కూలీల సహకారంతో, తమ ఎక్సైజ్ శాఖ అధికారులు సైతం నాటిన ఈతవనాలను పెంచి పెరిగేలా పరిరక్షిస్తామని ఎక్సైజ్ సీ.ఐ. తెలిపారు. బాల్కొండ తాసిల్దార్ శ్రీధర్, ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి, ఎక్సైజ్ ఎస్సై గంగాధర్, ఈజీఎస్ ఏపీవో ఇందిరా, సచివాలయ కార్యదర్శి శ్రీధర్, గీత కార్మిక సంఘం అధ్యక్షుడు అమర్నాథ్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



అక్షర విజేత NEWS

నిజం నిర్భయం నిష్పక్షం

విజేత

శనివారం జులై 13,2024


# నేటి యువ నేతలే రేపటి నవ నిర్మాణ పౌరులు

### రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూజల గోపికృష్ణ...



అక్షర విజేత సిద్దిపేట

నేటి యువ నేతలే రేపటి నవ నిర్మాణ పౌరులు అవుతారు అని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూజల గోపి కృష్ణ అన్నా. శుక్రవారం రోజు సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గత 3 రోజుల క్రితం యూత్ కాంగ్రెస్ మెంబెర్ షిప్ ని లంచ్ చేయడం జరిగింది అని ఈ మెంబెర్ షిప్ గురించి గ్రామా స్థాయి నుండి ప్రతి యువతకు తెలియజేసి యూత్ కాంగ్రెస్ లో మెంబర్షిప్ చెపియాలి అని కోరారు.ఈ ప్రోగ్రాం కి జిల్లా రిటర్నింగ్ అధికారిగా నికిలేష్ ని నియమించటం జరిగింది అని అన్నారు. కొద్ది రోజుల్లో రాష్ట్ర లో యూత్ కాంగ్రెస్ ఎన్నికలు ఉంటాయని అని అన్నారు.యూత్ కాంగ్రెస్ లో చేరండి దేశ ప్రగతి బాటలో వేయండి అని అన్నారు.చాలా మంది యువతి యువకులు యూత్ కాంగ్రెస్ లో జాయిన్ కావడానికి హాసక్తి చూపిస్తున్నారు అని అన్నారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం యువత కు అన్ని రంగాల్లో పెద్ద పీట వేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్యామ్. అసెంబ్లీ అధ్యక్షుడు వాహబ్.వైస్ ప్రెసిడెంట్ బాబూ. ప్రధాన కార్యదర్శి సాదుల పవన్. సాయి ప్రతాప్.అంజిరెడ్డి. శేషి.కమలాకర్. అజ్మత్.రాజు.ప్రవీణ్.జునేది. తదితరు

# ఘనంగా మీర్ అహ్మద్ అలీ నవాబ్ జింగ్ బహదూర్ జయంతి వేడుకలు...



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ జాతీయ రహదారి ప్రక్కనే గల మహాత్మ జ్యోతిరావు విగ్రహం ముందు తెలంగాణ ఇంజనీర్ డే మీర్ అహ్మద్ అలీనవాబ్ జింగ్ బహధుర్ 147వ జయంతి వేడుకలను మోర్తాడ్ మండల టి .యు .ఎఫ్. ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మీర్ హమ్మద్ అలీ నవాబ్ జిమ్ బహదూర్ చిత్రపటానికి జ్యోతిని వెలిగించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టి .యు .ఎఫ్. మండల ప్రధాన కార్యదర్శి దుమాల బాబురావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నీటి పారుదల పితామహుడుగా పేరొందారని ఆయన అంతేకాకుండా తెలంగాణలో రైతాంగానికి సాగు నీటి కోసం, ప్రజలకు తాగునీటి కోసం ప్రాజెక్టులను ఏర్పాటు చేసిన ఘనత ఆయనదేనని వారు కొనియాడారు. తాగునీటి కోసం, సాగునీటి కోసం ప్రాజెక్టులు నిర్మించి, భూగర్భ జలాలు పెంపకం కోసం, అధిక వర్షాలు కురిస్తే వరదల బారిన రైతులు పండించే పంటలు గురికాకుండ, వరద ముప్పులను సైతం తప్పించే విధంగా ఎన్నో రైతన్న కోసం, ప్రజల తాగు నీటి కోసం, భూగర్భ జలాల పెంపుదల కోసం కృషిచేసిన జింగ్ సేవలు మర్చిపోలేనివి అని అన్నారు. ఈ కార్యక్రమంలో టియుఎఫ్ సలహాదారులు ఎం. రాజారాం, రామన్నపేట బాబురావు, సదానంద్, జి, గంగాధర్, లింగాలన్న, తదితరులు పాల్గొన్నారు.

# వీణా దారి పాఠశాలలో ఆషాడ గోరింటాకు కార్యక్రమం



అక్షర విజేత,చొప్పదండి:

చొప్పదండి మండల కేంద్రంలోని వీణాధరి పాఠశాలలో ఆషాడ మాసం సందర్భంగా శుక్రవారం రోజున పాఠశాలలోని విద్యార్థినులకు గోరింటాకు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ, మన భారతదేశ సంప్రదాయం ప్రకారం ఆషాడ మాసంలో గోరింటాకును చేతులకు, కాళ్లకు పెట్టుకోవడం వల్ల జూన్, జూలై మాసంలో వచ్చే మార్పులకు, మానవ శరీరంలో వచ్చే మార్పులు సమతుల్యంగా ఉంచడానికి మరియు క్రిమి కీటకాల నుండి రక్షణ పొందడానికి గోరింటాకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించాలి

### పదోన్నతులతో పాటు బాధ్యతలు మరవద్దు

### ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి





అక్షర విజేత సిద్దిపేట

సిద్దిపేట పాఠశాల స్థాయిలో విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించాలని తద్వారా విద్యార్థులు శారీరక మానసిక అభివృద్ధి సాధిస్తారని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి అన్నారు. సిద్దిపేటలోని చంద్రమౌళి గార్డెన్ లో శుక్రవారం వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు తోట సతీష్ ప్రధాన కార్యదర్శి కదుర్ల హరికృష్ణ అధ్యక్షతన వ్యాయామ ఉపాధ్యాయుల ఓరియంటేషన్ తరగతులు, ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలకు ప్రోత్సాహం అందించి మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దడం కోసం వ్యాయామ ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను అప్గ్రేడేషన్ చేసి పదోన్నతులు ప్రభుత్వం కల్పించిందన్నారు. పదోన్నతులు పొందడంతో పాటు తమ తమ బాధ్యతలను గుర్తిరిగి విద్యార్థుల్లోని క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించాలన్నారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు క్రమశిక్షణ అలవర్చి సంస్కారవంతమైన జీవితాన్ని అలవర్చేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ బడుల్లో అన్ని వసతులు కల్పించడంతోపాటు విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ఎక్కడ తగ్గకుండా ప్రభుత్వ బడుల పటిష్టతకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అందులో భాగంగా ప్రభుత్వ బడుల పట్టిష్టతకు మన వంతు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను ఎమ్మెల్సీ సత్కరించారు. ఓరియంటేషన్ ట్రైనింగ్ లో భాగంగా కోకో, యాంటీ డ్రగ్స్, వ్యాయామ విద్య ప్రాధాన్యత అంశాలపై ఇవ్వడం జరిగింది. కోకో అసోసియేషన్ రిఫ్రి బోర్డు చైర్మన్ సదానందం ఆంటీ డ్రగ్స్ గురించి ఐటీ సెల్ ఎస్సై నరేందర్ మరియు వ్యాయామ విద్యా ప్రాధాన్యత గురించి వందేమాతరం ఫౌండేషన్ చైర్మన్ మాధవ రెడ్డి తరగతులు తీసుకున్నారు. ఐటీ సెల్ ఎస్ఐ నరేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ మారకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత, డ్రగ్స్ మహమారిని తరిమేద్దాం డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం,మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సూచించారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించడం జరిగింది పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని తెలిపారు. విద్యార్థి ప్రవర్తనలో మార్పు వస్తే వెంటనే తల్లిదండ్రులకు మరియు పోలీసులకు తెలియపరచాలని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారుమహిళలకు పిల్లలకు ఏవైనా ఇబ్బందులు ఉంటే వెంటనే షీ టీమ్స్ బృందాలను సంప్రదించాలని తెలిపారు. మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి గంజాయి ఇతర మత్తు పదార్థాల గురించి షీ టీమ్స్ బృందాలు కాలేజీ స్కూళ్లలో పిల్లలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి రాఘవరెడ్డి అధ్యక్షులు సోమేశ్వరరావు మాట్లాడుతూ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా మేమందరం ఎదురు చూసినటువంటి ఫిజికల్ డైరెక్టర్ ప్రమోషన్లను ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుని పాత్ర ఎంతో ఉందని చదువుతోపాటు వ్యాయామ విద్యకు కూడా తగినంత ప్రాధాన్యత నివ్వాలని తల్లిదండ్రులను కోరారు ఆరోగ్యం ఉంటేనే మనం ఏదైనా సాధించవచ్చు ప్రతిరోజు క్రీడల వలన విద్యార్థుల్లో శారీరక మానసిక ఎదుగుదల జరుగుతుంది అని అన్నారు వ్యాయామ విద్యను పాఠశాలలో తప్పనిసరి చేయాలని అదేవిధంగా ప్రతి ప్రాథమిక పాఠశాలలో కూడా ఒక వ్యాయామ ఉపాధ్యాయుని నియమించాలని అన్నారు. రాష్ట్ర జాతీయ స్థాయిలో పాల్గొనే క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సహించాలని కోరారు. ప్రతి పాఠశాలకు క్రీడా సామాగ్రి కొరకు 25వేల రూపాయలు మరియు జిల్లా మరియు రాష్ట్రస్థాయిలో నిర్వహించే స్కూల్ గేమ్స్ పోటీల ఘనంగా నిర్వహించేలా ఆర్థిక సహకారం అందించాలని అన్నారు. వందేమాతరం ఫౌండేషన్ చైర్మన్ మాధవ రెడ్డి మాట్లాడుతూ వ్యాయామ విద్యను తప్పనిసరి విద్యగా గుర్తించాలి విద్యతోపాటు సమాన ప్రాధాన్యతను ఇవ్వాలి. మైదానంలో ఎక్కువ సమయం గడపడం వల్ల పిల్లల్లో ఉన్న ఒత్తిడి తగ్గుతుంది సమాజంలో ఏ విధంగా ఉండాలో మైదానం నేర్పుతుంది క్రమశిక్షణ వస్తుంది ఈ రోజుల్లో నైతిక విలువలు రోజురోజుకు తగ్గిపోతున్నాయి కుటుంబ యొక్క ప్రాధాన్యత తగ్గుతుంది కావున తప్పనిసరి పిల్లలు క్రీడల్లో ఆడేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా టి ఎస్ అధ్యక్షులు తోట సతీష్ ప్రధాన కార్యదర్శి కదుర్ల హరికృష్ణ మాట్లాడుతూ ఈ యొక్క ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించుకోవడానికి అనుమతినిచ్చిన జిల్లా విద్యాధికారి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. సిద్దిపేట జిల్లాలో వ్యాయామ విద్య అభివృద్ధికై మేమంతా నిరంతరం శ్రమిస్తామని జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా నిలబెట్టడానికి మా వంతు కృషి చేస్తామని అన్నారు. ఇలాంటి ఓరియంటేషన్ ట్రైనింగ్లు జరగడం వల్ల నూతనంగా వచ్చిన నియమ నిబంధనలు తెలుసుకోవచ్చని అన్నారు.

అనంతరం ఏం ఎల్ సి కూర రగోతం రెడ్డి ని, టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బి రాఘవ రెడ్డిని, గౌరవ అధ్యక్షులు సోమేశ్వరరావు ని ,నూతనంగా ప్రమోషన్ పొందిన వ్యాయామ ఉపాధ్యాయులందరినీ, ఘనంగా సత్కరించడం జరిగింది.

ఈ యొక్క కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ రామేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, టి పి యు ఎస్ రాష్ట్ర బాధ్యులు శ్రీనాకర్ రెడ్డి జిల్లా టి పి యు ఎస్ ప్రధాన కార్యదర్శి మురళీధర్, పి ఈ టీ ఎ. టి ఎస్ రాష్ట్ర బాధ్యులు ఇలియాస్ రావు, రమణారెడ్డి, విజయ రేఖ , లక్ష్మీనారాయణ, బిక్షపతి, సౌందర్య, కోశాధికారి రాంనర్సయ్య, రాజమోహన్ గౌడ్, లలితా భవాని ,రజిత, గంగాభవాని, శైలజ, భాస్కర్ సతీష్, విష్ణు, రాధిక పాల్గొన్నారు.

# బౌద్ధ బిక్షులకు వర్ష వాసం,అన్నదానం చేసిన పాలెం గ్రామ వాస్తవ్యులు



అక్షర విజేత, మోర్తాడ్ : బీహార్ లోని బుద్ధ గాయలో బుద్ధ భగవాన్ నియమించిన నియమాల్లో ఒకటైన వర్షవాసం ప్రధానమైనది బౌద్ధ బిక్షవులు పాటిస్తు%శీ%టారు అని నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలం లోనిపాలెం గ్రామానికి చెందిన, వర్షవాస%శీ%లోబౌద్ధ బిక్షవులు ఉన్న చోటనే 3నెలల వరకు, వేరే ప్రాంతాలకు ప్రయాణిచకుండా, ఒకే చోట స్థిరంగ ఉంటు ధ్యానలో నిమగ్నమై ఉంటారు గనుక నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం పాలెం గ్రామానికి చెందిన అరె గంగాధర్ దంపతులు, బౌద్ధ బిక్షవులకు ప్రారంభ వర్ష వాసం లో భాగంగా అన్నదనాన్ని, బుద్ధ గాయలోని బుద్ధ భగవాన్ సంపూర్ణ జ్ఞానోదయం పొందిన చోట 50 మంది బౌద్ధ బిక్షవులకు అన్నదానం నిర్వహించారు. అన్నదనాన్ని మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామానికి చెందిన బంతే సత్య బోధి దంపతులు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా బంతే సత్య బోధి మాట్లాడుతూ అరె, గంగాధర్, దంపతులు చేసిన అన్నదానం బౌద్ధ బిక్షవులు స్వీకరించి అరె, గంగాధర్ దంపతులకు బౌద్ధ సంప్రదాయ పద్ధతిలో వారిని ఆశీర్వాదం ఇవ్వడం జరిగింద అన్నారు, ఆరే గంగాధర్ దంపతులు బంతే సత్య బోధి బీహార్ లోని బుద్ధగయాలో బుద్ధ భగవాన్ వద్ద గత కొంత కాలంగా అక్కడే నివాసం ఉంటూ సంపూర్ణ జ్ఞానోదయం పొందారు.

# బాల్కొండలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు...



అక్షర విజేత, మోర్తాడ్ : రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి రాష్ట్ర కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గా, రాష్ట్ర కిసాన్ ఖేత్ అధ్యక్షులు అన్వేష్ రెడ్డి రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ గా, కాసుల బాలరాజ్ ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్స్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించడంతో బాల్కొండ మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. కార్పొరేషన్ పదవులకు బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో బాల్కొండ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ,కార్యదర్శ సభ్యులు, నాయకులు, బాల్కొండ మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రమైన బాల్కొండ లోని జాతీయ రహదారిపై టపాసులు కాల్చి, మిఠాయిలు పంచి తినిపించుకుంటూ కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
శనివారం జూలై 13,2024

## పరిసరాల అపరిశుభ్రతతోనే సీసనల్ వ్యాధులు

### ...నగర మేయర్ దండు నీతూ కిరణ్



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : పరిసరాల అపరిశుభ్రతతోనే సీసనల్ వ్యాధులు వస్తాయని నగర మేయర్ దండు నీతూ కిరణ్ అన్నారు. శుక్రవారం నగరంలోని 14వ దివిజన్ డెయిరీ ఫామ్ ప్రాంతంలో ఇటీవలే డెంగ్యూ వ్యాధి బారిన పడిన కుటుంబాన్ని మేయర్ , డిప్యూటి మేయర్, మున్సిపల్ కమీషనర్, డిప్యూటి కమీషనర్ లు పరమర్శించారు.ఫ్రై డ్రై డే కార్యక్రమంలో బాగంగా 14వ డివిజన్ డైరీ ఫామ్ ప్రాంతంలో పర్యటించి ప్రజలకు సీసనల్ వ్యాదుల వ్యాప్తి, వర్షాకాలంలో విష జ్వరాలపై అవగాహన కల్పించారు. సీసనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు చుట్టు పరిసరాలను శుభంగా ఉంచుకోవాలని ఇంట్లో, ఇంటి చుట్టు పక్కల నీరు నిల్వా ఉండకుండా చూసుకోవాలని అన్నారు. డెంగ్యూ వ్యాది శుభ్రమైన నీటిలో పెరిగే దోమ కాటు వల్ల వస్తుందని కావున ప్రజలు ఎక్కువ రోజులునీరు నిలువ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభం చేసుకోవాలని తెలిపారు. ఎవరైనా వ్యాధుల బరిన పడినట్లైతే స్థానిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేసి మందులు అందించటం జరుగుతుందని అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో నుండి తీసుకోవలసిన అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమములో డిప్యూటి మేయర్ ఇద్రీస్ ఖాన్, మున్సిపల్ కమీషనర్ మంద మకరంద్, డిప్యూటి కమీషనర్ రాజేంద్ర కుమార్, అర్సపల్లి ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి సాక్రమాట్, మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఖమ్మం మున్సిపల్ నగరపాలక సంస్థ 4వ తరగతి ఉద్యోగుల ప్రథమ మహాసభ

### -నాలుగో తరగతి ఉద్యోగులకు ఉచిత క్వోర్టర్స్ ఇవ్వాలి : బుర్రి వెంకటేశ్వర్లు




అక్షర విజేత ఖమ్మం టౌన్ :-

ఖమ్మం: ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ నాలుగో తరగతి ఉద్యోగుల ప్రధమ మహాసభ ఖమ్మం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం మున్సిపాలిటీ నుండి టీఎన్జీఎస్ ఫంక్షన్ ఉన్న వరకు బారీ ప్రదర్శన నిర్వహించారు.అనంతరం టీఎన్జీవోస్ జిల్లా నాయకులు బుల్లెట్ శ్రీను జండా ఆవిష్కరణ సభ ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో నగర పాలక సంస్థ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నగర అధ్యక్షులు బుర్రి వెంకటేశ్వర్లు, కార్యదర్శి మల్లెపాక బంగారి సభ నుద్దేశించి ప్రసంగించారు. . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా నగరపాలక సంస్థలో నాలుగో తరగతి ఉద్యోగులుగా ఉన్న అనేకమంది చాలీచాలని జీతాలతో కుటుంబ పోషణ జరుపుకుంటున్నారని ప్రభుత్వాలు పాలకులు మారిన నిబద్ధతతో తమ పారిశుద్ధ్య పనులు ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నెరవేరుస్తున్నామని అన్నారు, పాలకులు తమ నాలుగో తరగతి ఉద్యోగాలలో పట్ల వివక్షత చూలుతున్నారని తక్షణమే వివక్షత మాని, పర్మినెంట్ ఉద్యోగస్తులకు రావలసిన న్యాయమైన సమస్య లను పరిష్కరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు .సుదీర్ఘకాలంగా నగరపాలక సంస్థలో పనిచేస్తున్న తమకు ఉచితంగా క్వార్టర్స్ మంజురు చేయాలని , విద్యార్హతను బట్టి ప్రమోషన్స్ ఇవ్వాలని తీర్మానం మహాసభలో రేవతి సెంటర్ నందు గత 50 సంవత్సరాలుగా ఉన్న మున్సిపాలిటీ కోటర్స్ ని పర్మినెంట్ ఉద్యోగులైన వారికి వెంటనే ఇవ్వాలని తీర్మానం చేశారు. అదేవిధంగా ప్రతి ఉద్యోగికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ సందర్భంగా తీర్మానం చేయడం జరిగింది అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఎనగరపాలక సంస్థ నాలుగో తరగతి ఉద్యోగ సంఘ నూతన కమిటి ఎన్నికక్లాస్ ఫోర్త్ యూనియన్ గా జిల్లా గౌరవ అధ్యక్షులుగా సూరేపల్లి శ్రీనివాస్,గౌరవ సలహాదారుడుగా కే.మల్లయ్య నగర అధ్యక్షులుగా బుర్రి వెంకటేశ్వర్లు,కార్యదర్శిగా మల్లెపాక బంగారి ,కోశాధికారిగా కుక్కల చంద్రశేఖర్,ఉపాధ్యక్షులుగా బచ్చలకూరి సైదులు ,దేవరకొండ రమేష్ ,మహిళా అధ్యక్షులుగా సిహెచ్ గోపమ్మ, నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గ ప్రసాద్, సూర్యం బాబు, కడియాల వీరాస్వామి, పాతకోటి రవి కుమార్, గుంతేంటి వెంకటేష్, మాధవి, సక్కు బాయి తదితరులు నాయకులు ఎన్నుకున్నారు

# పారదర్శకంగా 'మహిళా శక్తి' లబ్ధిదారుల ఎంపిక

### ... వివక్షకు తావిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం
### ... కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పష్టీకరణ




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : మహిళా సాధికారతే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహిళా శక్తి కార్యక్రమం ద్వారా వివిధ యూనిట్ల స్థాపన కోసం పూర్తి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పష్టం చేశారు. లబ్ధిదారుల ఎంపికలో వివక్షను ప్రదర్శిస్తూ పొరపాట్లకు ఆస్కారం కల్పిస్తే, సంబంధిత ఏపీఎంలను బాధ్యులుగా పరిగణిస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో శుక్రవారం మహిళా శక్తి కార్యక్రమంపై జిల్లా, మండల మహిళా సమాఖ్య ప్రతినిధులకు, డీపీఎంలు, ఏపీఎంలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా శక్తి కార్యక్రమం ఉద్దేశ్యాన్ని కలెక్టర్ వివరిస్తూ, మహిళలను ఆర్థికంగా మరింత ప్రగతిబాటలో పయనింపజేయాలనే సంకల్పంతో ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ఇప్పటికే పాఠశాల విద్యార్థులు ఏకరూప దుస్తులను కుట్టి ఇచ్చే బాధ్యతలతో పాటు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ బడులలో పనులను సైతం స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారానే కొనసాగిస్తోందని గుర్తు చేశారు. జిల్లాలో సుమారు లక్షా 80 వేల యూనిఫామ్స్ కుట్టే బాధ్యతలను మహిళా సంఘాలకు అందిస్తున్నామని, తద్వారా ఒక్కో జత కుట్టుకూలీ 75 రూపాయలు చొప్పున మహిళా సంఘాలకు సుమారు కోటిన్నర రూపాయల వరకు ఆదాయం సమకూరుతుందని తెలిపారు. భవిష్యత్తులోనూ వీరికి అంగన్వాడీ సెంటర్లు, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ లు కుట్టించే ఆర్డర్లు కూడా అందిస్తామని అన్నారు. రెండవ జత ఏకరూప దుస్తులను త్వరితగతిన అందించేలా చూడాలని మహిళా సమాఖ్య ప్రతినిధులకు సూచించారు. కాగా, మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళా సంఘాలలో ఔత్సాహిక సభ్యులకు వారి అభిరుచికి అనుగుణంగా వివిధ యూనిట్ల స్థాపన కోసం ఎంపిక చేసే ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరగాలని కలెక్టర్ ఏపీఎంలను ఆదేశించారు. ఆసక్తి, అభిరుచి, నైపుణ్యత, స్థానిక మార్కెట్ పరిస్థితులు వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని సభ్యులను ఎంపిక చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని మహిళా స్వయం సహాయక సంఘాలు, వాటిలో కొనసాగే ఔత్సాహిక సభ్యులకు ప్రయోజనం చేకూరేలా చూడాలని హితవు పలికారు. త్వరితగతిన యూనిట్ల గ్రౌండింగ్ కోసం చొరవ చూపాలని, ప్రతి యూనిట్ విజయవంతంగా కొనసాగేలా, తద్వారా మహిళా సాధికారత సాధించాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా అంకిత భావంతో కృషి చేయాలని అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి విమర్శలు, ఫిర్యాదులకు తావులేకుండా మహిళా శక్తి కార్యక్రమం జిల్లాలో విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో మహిళా సంఘాల సభ్యులను కలిసి, వారికి ఏ రంగంలో ఆసక్తి ఉంది, స్థానికంగా మార్కెట్ స్థితిగతులను అధ్యయనం చేసి వివిధ యూనిట్ల స్థాపన కోసం బ్యాంకు రుణాలు ఇప్పించడం, నాణ్యమైన ఉత్పాదకత, మార్కెటింగ్ వంటి వాటికి తోడ్పాటును అందించాలని అన్నారు. యూనిట్లు నెలకొల్పిన తరువాత కూడా క్రమం తప్పకుండా వాటి



పనితీరును పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం తొలివిడతగా మంజూరు చేసిన యూనిట్లను లక్ష్యానికి అనుగుణంగా పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయించి, విజయవంతంగా నిర్వహిస్తే, వచ్చే ఏడాది మరింత పెద్ద ఎత్తున జిల్లాకు యూనిట్లు మంజూరయ్యేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మహిళా శక్తి కార్యక్రమాన్ని ఆషామాషీగా భావించకుండా, లబ్ధిదారుల ఎంపిక, యూనిట్ల స్థాపన, ఉత్పత్తుల మార్కెటింగ్ తదితర అన్ని అంశాలపై పూర్తిస్థాయిలో దృష్టిసారించి, మహిళలు ఆర్థికాభివృద్ధి దిశగా ముందడుగు వేసేలా ఏపీఎంలు చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు. వచ్చే వారం మలివిడత సమావేశం నిర్వహిస్తామని, సమగ్ర వివరాలతో రావాలని సూచించారు. క్షేత్రస్థాయిలో తాను కూడా యూనిట్లను పరిశీలిస్తానని, ఎక్కడైనా లోపాలుంటే ఏపీఎంలపై చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. కాగా, మహిళా సంఘాల సభ్యులు సైతం మహిళా శక్తి కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, తమ అభిరుచికి తగిన యూనిట్లను ఎంచుకుని వ్యాపార దక్షత, వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకుని లాభాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మొదటి విడత లబ్ధిదారులు విజయవంతంగా యూనిట్లను నడపగలిగితే, వారిని స్ఫూర్తిగా తీసుకుని మిగతా మహిళా సభ్యులు కూడా ఉత్సాహంగా ముందుకు వస్తారని అన్నారు. అందరూ మూస ధోరణిలో ఒకే రకమైన యూనిట్లను కాకుండా, మార్కెట్ డిమాండ్, తమతమ నైపుణ్య అభిరుచికి అనుగుణంగా యూనిట్లను ఎంచుకుని పూర్తి శక్తిసామర్థ్యాలతో నిర్వహించి ఆర్థిక పురోగతి సాధించాలని సూచించారు. అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ అంకిత్, డీఆర్డీఓ సాయాగౌడ్, లీడ్ బ్యాంకు మేనేజర్ సి.అశోక్ చౌహన్, పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి జగన్నాథ చారి, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ సురేష్ కుమార్, ఫిషరీస్ ఏ.డీ రాజనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి - ఏ బి వి.పి జిల్లా కన్వినర్ సురేష్




అక్షర విజేత గద్వాల్ బ్యూరో

ఏబీవీపీ గద్వాల్ జిల్లా ఆధ్వర్యంలో గద్వాల్ జిల్లా కలెక్టరేట్ ముట్టడిఅఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏ బి వి పి గద్వాల్ జిల్లా ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్నటువంటి 7800 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గద్వాల్ జిల్లా కలెక్టరేట్ ముట్టదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏబీవీపీ గద్వాల్ జిల్లా కన్వీనర్ సురేష్ మాట్లాడుతు ఎన్నికల ముందు విద్యార్థులకు మోసపూరిత హామీలు ఇచ్చి పేద విద్యార్థుల ఓట్లు దన్నుకొని నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెఆడ్డి గద్దెనెక్కి అదికారంలోకి వచ్చి ఏడు నెలలు కావస్తున్నా ఇప్పటివరకు విద్యార్థులకు ఎటువంటి న్యాయం చేయలేదనీ మండి పడ్డారు, ఏబీవీపీ కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేసి టౌన్ పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లడం జరిగింది.ఇప్పటికైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి పెండింగ్ లో ఉన్నటువంటి 7800 కోట్ల స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. లిఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేష్, గణేష్,మరియు ఎస్ ఎఫ్ డి జిల్లా కన్వీనర్ నరేష్ , మురళి,నరేష్, వీరశేఖర్, అనిల్, పవన్, చందు, లోకేష్, శాంతిరాజ్, శ్రీధర్,నవీన్, మహేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. లిఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేష్, గణేష్,మరియు ఎస్ ఎఫ్ డి జిల్లా కన్వీనర్ నరేష్ , మురళి,నరేష్, వీరశేఖర్, అనిల్, పవన్, చందు, లోకేష్, శాంతిరాజ్, శ్రీధర్,నవీన్, మహేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించే వృత్తి... ఉపాధ్యాయ వృత్తి - సరితమ్మ....



అక్షర విజేత మల్దకల్

ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ.మల్దకల్ మండలం అమరావాయి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదోన్నతులు పొందిన,బదిలీపై వెలుతున్న ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో సరితమ్మ ముఖ్య అతిథులుగా హాజరైన్నారు... బదిలీపై వేరే పాఠశాలకు వెలుతున్న ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు పలుకుతూ మరియు స్వాగత సన్మాన కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులను శాలువా, పూలమాలలతో సన్మానించారు...కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులను శాలువా, పూలమాలలతో సన్మానించారు... అనంతరం ఇంచార్జీ సరితమ్మ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజమేనని,పని చేసిన చోట మంచి పేరు సంపాదించుకోవాలన్నారు...విద్యార్థుల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించి వారి బంగారు భవిష్యత్ కు బాటలు వేసిన ఉపాధ్యాయులు పాఠశాలను వీడి బదిలీపై వెలుతున్న సందర్భంగా వారికిదే ఆత్మీయ వీడ్కోలు పలకడం జరుగుతుందని సరితమ్మ అన్నారు.ఈ కార్యక్రమంలో ధరూర్ మండల మాజీ జెడ్పీటిసి పద్మ వెంకటేశ్వర రెడ్డి,మాజీ ఎంపిటిసి అలివేలమ్మ అమరావాయి కృష్ణారెడ్డి,జెడ్పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నరేష్,మాజీ సర్పంచ్ పద్మమ్మ, ధోని ఆంజనేయులు, కుర్వ శ్రీనివాసులు,తిమ్మయ్య,లక్షణ్,గోపాల్ రెడ్డి, సాగర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..


అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION



## సంపద వనాలను సందర్శించిన మండల ప్రత్యేక అధికారి శ్రీమతి శిరీష గారు



అక్షర విజేత మునగాల:
మునగాల న్యూస్‌బీ మండల ప్రత్యేక అధికారి శ్రీమతి శిరీష %ణఎ జజుూ% మేడం మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్ పంచాయతీ కార్యదర్శులు బరాకాతగూడెం కృష్ణానగర్ సంపద వనా లు లు పరిశీలించినది మరియు వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జి వెంకటేశ్వర్లు అనిత పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్ సులోచన మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది తో గ్రామంలోని పారిశుద్ధ పనులను పరిశీలించి వర్షాకాలంలో పారిశుద్ధ పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని %ణఎ జజుూ% గారు తగు సూచనలను తెలియజేసినారు..

## గున్ముకుల గ్రామంలో 358 సర్వేనెంబర్ పై పూర్తి విచారణ జరిపించాలి...

## అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలి....



అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:
ధన్వాడ:నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని గునుముకుల గ్రామంలో ఉన్న 358 సర్వేనెంబర్ పై ధన్వాడ మండల రెవిన్యూ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని నారాయణపేట జిల్లా సిపిఐ కమిటీ సభ్యులు పి. వెంకటేష్ , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గుండు నర్సింలు తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గున్ముకుల గ్రామంలో టిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన కొందరు నాయకులు 358 సర్వేలో ఉన్న ప్రభుత్వ భూములను కబ్జాకు గురిచేసి ఆక్రమణ నిర్మాణాలు చేపడుతున్నారని వారు వివరించారు. ఇట్టి విషయంపై ప్రజావాణిలో నారాయణపేట జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయనున్నట్లు వారు వివరించారు. వెంటనే ధన్వాడ మండలం తాసిల్దార్ ఆధ్వర్యంలో 358 సర్వే నంబర్ లో ఉన్న భూములను విచారణ చేపట్టాలని వారు కోరారు లేనియెడల ధన్వాడ మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్ని వారు హెచ్చరించారు.

## యువజన కాంగ్రెస్ ఎన్నికలపై అవగాహన



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : యువజన కాంగ్రెస్ ఎన్నికల నోటిఫికేషన్ విడులైన సందర్భంగా ఎన్నికల్లో పోటీ చేసే యువతి,యువకులకు ఎన్నికల్ అధికారి ప్రశాంత్ జిల్లా కి విచ్చేసి ఎన్నికల అవగాహన కల్పించారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు విక్కీ యాదవ్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ నాయకత్వ లక్షణాలు,రాజకీయాలో రాణించాలనుకునే ప్రతి యువతీ, యువకులు యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో పోటీ చేసి నాయకుడిగా ఎదిగే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను ఉత్పత్తి చేసే ఒక కర్మాగారం అని ,దేశం లో రాష్ట్రం లో ఉన్న ఎందరో గొప్ప గొప్ప నాయకులు యువజన కాంగ్రెస్ ద్వారానే రాష్ట్ర రాజకీయాల్లో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని కావున మండల,అసెంబ్లీ,జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీ చేసి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నవాజ్, రాష్ట్ర నాయకులు ముద్దసీర్,అదనాన్,మెయిన్,శుభం,వినోద్,సాయి కుమార్ పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

**. . . కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**. . . కమ్యూనిటీ హెల్త్ సెంటర్, పాఠశాలలు తనిఖీ**





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి:
ప్రభుత్వ ఆసుపత్రులకు ఎంతో నమ్మకంతో వచ్చే నిరుపేదలు, సామాన్య ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించి సర్కారు దవాఖానాల పనితీరుపై మరింత నమ్మకాన్ని పెంపొందించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వైద్యాధికారులు, సిబ్బందికి హితవు పలికారు. శుక్రవారం ఆయన వర్ని మండల కేంద్రంలోని ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను తనిఖీ చేశారు. 30 పడకల సామర్థ్యం కలిగిన ఈ ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల తీరును కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలోని రిజిస్ట్రేషన్ కౌంటర్, అవుట్ పేషంట్, ఇన్-పేషంట్ విభాగాలు, వివిధ వార్డులను సందర్శించారు. ప్రతి శుక్రవారం నిర్వహించే ఆరోగ్య మేళా సందర్భంగా అందిస్తున్న ప్రత్యేక వైద్య చికిత్సలు, మధుమేహం, రక్తపరీక్షలు చేస్తున్న తీరును పరిశీలించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు సగటున ఎంతమంది రోగులు వస్తారు, ఎంతమంది ఇన్ పేషంట్లుగా చేరుతున్నారు, స్థానికంగానే కాన్పులు చేస్తున్నారా అని వైద్యులను ఆరా తీశారు. సాధారణ ప్రసవాలను స్థానికంగానే చేస్తున్నామని, హైరిస్క్ కేసులను బోధన్ లోని జిల్లా ఆసుపత్రికి, నిజామాబాద్ లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నామని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్యులు, సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేశారు. రోగులను పలుకరించి వారికి అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. వైద్యులు అందుబాటులో ఉండడం లేదని పలువురు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్, విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తన వెంట ఉన్న జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా గల అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలు చేయాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది అందరూ తప్పనిసరిగా సమయపాలన పాటించేలా పర్యవేక్షణ చేయాలని, ప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవలందేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

. . . పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

పాఠశాలల్లో మౌలిక వసతులను పెంపొందించేందుకు చేపడుతున్న పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చూడాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన వర్ని మండలం లోని శ్రీనగర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ఉన్నత పాఠశాలను, సత్యనారాయణపురంలోని ప్రభుత్వ బాలికల జెడ్పి హైస్కూల్ ను సందర్శించారు. నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులతో పాటు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను పరిశీలించారు. తుది దశలో మిగిలి ఉన్న పనులను సైతం నాణ్యతతో చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ జరిగిందా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, పాఠశాల ఆవరణను చదును చేయించి మొరం వేయించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, డీఈఓ ఎన్.వీ.దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ప్రజలకు ఇచ్చిన 6వాగ్దానాలను తప్పనిసరిగా ప్రభుత్వం నెరవేరుస్తుంది

**రెండు లక్షల రుణమాఫీ చేయడం ఖాయం**

**అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
ప్రజాస్వామ్యానికి లోబడి ప్రజలకు సేవ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.శుక్రవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు స్పీకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 వాగ్దానాలను తప్పనిసరిగా నెరవేరుస్తుందన్నారు. ఇచ్చిన వాగ్దానాలను ఇప్పటికే ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజలకు చేరవేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వం రైతుబంధు పేరిట ప్రజాధనాన్ని వృధా చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం రైతు భరోసా కింద ఎకరానికి 15 వేల రూపాయల చొప్పున చెల్లించేందుకు వీలుగా ప్రజాభిప్రాయ సేకరణ చేసేందుకు సబ్ కమిటీని వేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజా సేకరణ అనంతరం ఎన్ని ఎకరాలకు రైతు భరోసాను వర్తింపచేయాలో నిర్ణయం తీసుకున్న తర్వాత తప్పనిసరిగా రైతులకు పెట్టుబడి కింద ఎకరాకు 15 వేల రూపాయలు అందించడం జరుగుతుందని స్పీకర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రూపాయల మేరకు రుణమాఫీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా షాదీ ముబారక్ కింద 18 మంది లబ్ధిదారులకు, కళ్యాణ లక్ష్మి కింద 27 మంది లబ్ధిదారులకు స్పీకర్ చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు.
చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ సుధీర్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ , ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి, ఆర్డిఓ వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చింతలపూడి ఎంపీపి డా.రాంబాబు ఆశ్రం హాస్టల్ సందర్శన.





అక్షర విజేత:చింతలపూడి.
ఏలూరు జిల్లా చింతలపూడి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు డా. బి. రాంబాబు నాయక్ ఈ రోజు చింతలపూడి మండలం లో గల ఆశ్ర%శీ% హాస్టల్ సందర్శించి హాస్టల్ విద్యార్థుల భోజన%శీ% ఏర్పాట్లు మరియు వసతి లో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకోని సంబందించిన అధికారులతో మాట్లాడి హాస్టల్ వార్డెన్ తో మంచి భోజనతో పాటు విద్యార్థుల భోజన శాల ఏర్పాట్లు గురించి చెప్పడం జరిగింది . అనంతరం విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమములో యంఈఓ బి2 కిరణ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇన్ స్పైర్ అవార్డు-మనక్ కాంపిటేషన్ పోటీల గోడపత్రిక విడుదల



అక్షర విజేత సిద్దిపేట
శుక్రవారం సమీకృత జిల్లా కార్యలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా విద్యా శాఖ వారి ఈ కార్యక్రమంలో ఇన్ స్పైర్ అవార్డు-మనక్ కాంపిటేషన్ పోటిలకు సంబంధించిన గోడపత్రికను జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు మరియు ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని, ప్రతి పాఠశాల నుండి 5 ప్రాజెక్టులను రూపొందించాలని తెలిపారు. అదేవిధంగా జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయికి పోటీలకు ఎంపికయ్యేలా విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. 6వతరగతి నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. విద్యార్థులలో సృజనాత్మకతను, వైజ్ఞానిక దృక్పదాన్ని పెంపొందించడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. అలాగే పాఠశాలలో పనిచేస్తున్న భౌతిక శాస్త్ర, జీవశాస్త్ర, గణిత శాస్త్ర, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాడానికి విద్యార్థులు ప్రాజెక్టులు తయారు చేసే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఈ. శ్రీనివాసరెడ్డి, జిల్లా సైన్స్ అధికారి కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మానాల మోహన్ రెడ్డి సన్మానించిన కేశవేణు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ గా భాద్యతలు తీసుకున్న మానాల మోహన్ రెడ్డి ని హైదరాబాద్ లోని ఆయన కార్యాలయంలో శుక్రవారం నిజామాబాద్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు సన్మానించారు. ఈ సందర్భంగా కేశ వేణు మాట్లాడుతూ మానాల మోహన్ రెడ్డి కి చైర్మన్ పదవి రావడం సంతోషంగా వుందని,పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వ్యక్తి అని ఆయనకు ఈ పదవి రావడం అనేది కష్టపడే వారికి గుర్తింపు వుంటుందన్నారు. మానాల మోహన్ రెడ్డి చైర్మన్ గా సహకార యూనియన్ ను బలోపేతం చేస్తూ రాష్ట్ర మంత ఒకటిగా చేసి రేవంత్ రెడ్డి కి మరింత బలం చేకూరాలని ఆశించారు. చైర్మన్ పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి , సహకరించిన జిల్లా పెద్ద నాయకులందరికీ కశవేణు కృతజ్ఞతలు తెలిపారు. సన్మానించినవారిలో కాంగ్రెస్ నాయకులు కొండపాక రాజేష్,సుదీప్ రెడ్డి పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
శనివారం జూలై 13,2024
హైదరాబాద్

# మంత్రోని పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించండి....

### సిపిఐ నారాయణపేట జిల్లా కమిటీ సభ్యులు పి .వెంకటేష్...






ధన్వాడ బీ నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని మంత్రోని పల్లి గ్రామంలో గల ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రెగ్యులర్ ఉపాధ్యాయులు నియమించాలని సిపిఐ నారాయణపేట జిల్లా కమిటీ సభ్యులు పి వెంకటేష్ పేట జిల్లా కలెక్టర్ ను, డిఇఓ లను కోరారు. శుక్రవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మంత్రోని పల్లి గ్రామంలో ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు 60 మంది పైగా ఉన్నారన్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఉపాధ్యాయులు ప్రమోషన్ పై బదిలీ కావడం జరిగిందన్నారు. నేటికీ గత 20 రోజులు గడుస్తున్న పాఠశాలకు ఉపాధ్యాయులు సక్రమంగా హాజరు కావడం లేదని గ్రామస్తులు విన్నవించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మంత్రోని పల్లి గ్రామస్తుల, పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో పేట జిల్లా కలెక్టర్ కార్యాలయం,డిఈ ఓ కార్యాలయం ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

# జడ్పీ చైర్మన్ లింగాల కమల రాజు సతీమణి వసంత రాణికి ఘనంగా సన్మానం



అక్షరవిజేత, మధిర

మధిర ఎంప్లాయిస్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు సతీమణి  వసంత రాణి ని శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా వసంతరాణి ఎంప్లాయిస్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో పనిచేసి విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించారని ఆయన గుర్తు చేశారు. ఆమెతోపాటు బదిలీ అయిన మరి కొంతమంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పీపుల్ డెంటల్ కేర్ ను ప్రారంబించిన అర్బన్ ఎమ్మెల్యే

అక్షర విజేత, నిజామాబాద్ సిటీ : నగరంలోని ఖలీల్ వాడి లోని నూతనంగా ఏర్పాటు చేసిన  పీపుల్ డెంటల్ కేర్ హాస్పిటల్ ను అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ ప్రారంభించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. దంతాల సమస్యలకు అత్యాధునీక సౌకర్యాలతో పీపుల్ డెంటల్ కేర్ లో అందుబాటులో ఉంచారన్నారు. తక్కువ ఖర్చుతో కార్పేరేట్ తరహా వైద్యం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీపుల్ డెంటల్ కేర్ డాక్టర్ వివేక్, మనీష్ రావు, విజయ్, అశోక్, అనిల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్య  కాషాయీకరణకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు

- . . . నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి
- . . . ఐసా మాజీ జాతీయ కార్యదర్శి ఎమ్మెల్యే సందీప్ సౌరవ్
- . . . కేంద్ర ప్రభుత్వ అడుగులకు రాష్ట్రం వత్తాసు
- . . . విద్య రంగానికి భారీగా నిధుల కోత
- . . . ఐసా జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రసెన్ జిత్
- . . . నగరంలో భారీ ర్యాలీ,  విద్యార్థి గర్జన







అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : విద్య కాషాయకరణకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ ఐసా జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి పాలిగంజ్ ఎమ్మెల్యే కామ్రేడ్ సందీప్ సౌరవ్ అన్నారు. ఈ నెల 12, 13 తేదీలలో జరగనున్న ఐసా సమావేశాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా కేంద్రంలోని బసవ గార్డెన్ లో జరిగిన తెలంగాణ విద్యార్థి గర్జన సభకు సంఘం జిల్లా కార్యదర్శి జ్వాల అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సందీప్ సౌరవ్, ఐసా జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రసెన్ జిత్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. నూతన విద్యా విధానం ద్వారా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యారంగ కేంద్రీకరణ, ప్రైవేటీకరణ, కాషాయీకరణ విధానాలను ఐసా నేతలు తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం నెప్ అమలులో కేంద్ర ప్రభుత్వ అడుగులకు మడుగులు ఒత్తుతుందని విమర్శించారు. గత కేటాయింపులతో పోలిస్తే 60 శాతం నిధుల కోత విధించారని దీంతో విద్యారంగం నిర్వీర్యం అవుతుందని తెలిపారు. యూనివర్సిటీలను, ప్రభుత్వ విద్యను లేకుండా చేసి నిరుపేద విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నారని, విద్య హక్కును కాల రాస్తున్నారని తెలిపారు. విద్యా ఉపాధి పాలకుల కనీస బాధ్యత అని, దానిని అందించేందుకు నిరాకరించడం దుర్మార్గమని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను మనువాద పాలకులు తిరస్కరిస్తున్నారని, దానికి వ్యతిరేకంగా ఐసా పోరాటం చేస్తుందని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని, ప్రశ్నించే గొంతుకలపై నిరంతరం దాడులు చేస్తూ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని అన్నారు. అశాస్త్రీయ భావజాలాన్ని ప్రజలపై రుద్దుతున్నారని, పుక్కిటి పురాణాలను, మనువాద భావజాలాన్ని పాఠ్యాంశాలుగా చేర్చుతున్నారని తెలిపారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో విద్యారంగాన్ని బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తెలంగాణ ఉద్యమ లక్ష్యాలు నెరవేర్చేలా ప్రస్తుత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. నిరుద్యోగ యువతకి ఉపాధి అవకాశాలు కల్పించాలని, ప్రభుత్వ నియామకాలు చేపట్టాలని, పెండింగ్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని ఐసా నేతలు డిమాండ్ చేశారు. ఉద్యమాలకు కేంద్ర బిందువుగా ఉన్న తెలంగాణలో ఐసాను బలోపేతం చేయాలని, భవిష్యత్తులో బలమైన ఉద్యమాలను నిర్మించాలని ఆయన అన్నారు. సందీప్ సౌరవ్, ప్రసెన్ జిత్ ప్రసంగాలను ఉదయ్ కిరణ్ తెలుగులో అనువదించి మాట్లాడారు. తొలుత విద్యార్థి అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. వినయక నగర్ చౌరస్తా నుంచి బసవ గార్డెన్ వరకు ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు.  ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా, రాష్ట్ర నాయకులు ఉదయ్ కిరణ్, వీరు నాయక్, ఐసా రాష్ట్ర నాయకులు కిరణ్ కుమార్, అల్లి సాగర్, మేఘన, రుచిత, క్రాంతి, రాజు, వివిధ జిల్లాల నుండి నాయకులు,  కార్యకర్తలు, వెయ్యి మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలోఇచ్చిన హామీలు అమలు చేయాలి

### ప్రమాద నివారణకు సేఫ్టీ మోకులు తక్షణమే ఇవ్వాలి.560 జీవో ప్రకారం ప్రతి సొసైటీ కి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలి.

## కల్లుగీత కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్.






అక్షర విజేత ఖమ్మం టౌన్ :-

రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఖమ్మంజిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. ఈరోజు ఖమ్మం జిల్లా కేంద్రం మంచి కంటి ఫంక్షన్ హాల్ లో సంఘం జిల్లా కమిటీ సమావేశం లో జిల్లా అధ్యక్షులు బోడపట్ల సుదర్శన్ అధ్యక్షతన జరిగింది.  దీనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు హాజరై ప్రసంగించారు.ఐ-ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు గారికి, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గారికి రాష్ట్ర ప్రతినిధి బృందం ఇప్పటికే రెండుసార్లు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కానీ ఎలాంటి పురోగతి లేదన్నారు. వృత్తిలో ప్రమాదం వలన వందలాదిమంది గీత కార్మికులు  చెట్టు పై నుండి పడి చనిపోవడం, వికలాంగులు కావడం జరుగుతుంది. ఇప్పటికే 520 మంది ప్రమాదానికి గురయ్యారు వీరిలో  76 మంది చనిపోయారంటే ఎంత ప్రమాదమో అర్థం చేసుకోవచ్చు. వీటి నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. టాడి కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం ఐఏఎస్ గారి చొరవతో సేఫ్టీ రోప్ 2022 లో  యాదగిరిగుట్టలో రూపొందినప్పటికీ గత ప్రభుత్వం ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం కూడా జాప్యం చేస్తుంది. తక్షణమే ఇచ్చి గీత కార్మికులకు ప్రాణ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు పది లక్షలు రూపాయలు ఎక్స్ గ్రేషియా నెలరోజుల లోపు ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అయినా ఇప్పటివరకు ఎవరికీ ఇవ్వలేదు.ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదు. మెడికల్ బోర్డు విధానం తొలగించలేదు. ఎక్సైజ్ మినిస్టర్ జూపల్లి కృష్ణారావు గారు తక్షణమే వీటిపై స్పందించాలి. టాడి కార్పొరేషన్ నుండి ఇచ్చే తక్షణ సహాయం తీవ్ర జాప్యం జరిగింది వాటిని వెంటనే అందివ్వాలి. బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి  కేటాయించిన 22.20 కోట్ల రూపాయలతో నిర్మించిన నీరా కేఫ్ ని ఎలాంటి సంబంధం లేని టూరిజం డిపార్ట్మెంట్ నుంచి తొలగించి  టాడి కార్పొరేషన్ కి అప్పగించాలి అన్నారు. ప్రతి జిల్లాలో నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ ఏర్పాటు చేసి యువతి యువకులకు ఉపాధి కల్పించాలి అన్నారు.చెట్ల పెంపకానికి ప్రతి సొసైటీకి జీవో నెంబర్ 560 ప్రకారం 5 ఎకరాల చొప్పున భూమి ఇవ్వాలి. ఖమ్మం జిల్లా ముత్తగూడెం గ్రామంలో ప్రభుత్వ భూమిలో తాటి ఈత చెట్లు నాటి కబ్జాలో ఉన్న కల్లు గీత సొసైటీకి భూమి హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఆగస్టు 18 లోపు నిర్మించాలి. జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టాలి.50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికుని కి 4,000 రూపాయల పెన్షన్ ఇవ్వాలి. జిల్లా ప్రధాన కార్యదర్శి,  గాలి మాట్లాడుతూ జిల్లాలో తాటి ఉత్పత్తుల పరిశ్రమను ఏర్పాటు చేసి గీత కార్మికులకు ఉపాధి కల్పించాలి అన్నారు.ప్రమాద నివారణకు  సేఫ్టీ మోకులు  పంపిణీ కార్యక్రమం చేపట్టాలని  ఏజెన్సీ ప్రాంతాలలో కల్లు సొసైటీలను పునరుద్ధరించాలని అన్నారు. ఆగస్టు రెండు నుండి 18 వరకు జిల్లాలో అమరుల యాదిలో కార్యక్రమం చేపడుతున్నామని దానిని జయప్రదం చేయాలని జిల్లా ప్రజలకు , గీతా కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ సమావేశంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు కొండం కరుణాకర్ మోటపోతుల వెంకటేశ్వర్లు కాసాని రమేష్ మొక్క నాగేశ్వరరావు బోల్లి కొండ పాపయ్య రెడ్డి మల్ల వెంకటయ్య శ వ గాని ఉపేందర్ మరికంటి శ్రీనివాసరావు ఆలూరి కోటయ్య నాయుడు ఎంకన్న మద్దెల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

టూరిజం డిపార్ట్మెంట్ నుంచి తొలగించి  టాడి కార్పొరేషన్ కి అప్పగించాలి అన్నారు. ప్రతి జిల్లాలో నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ ఏర్పాటు చేసి యువతి యువకులకు ఉపాధి కల్పించాలి అన్నారు.చెట్ల పెంపకానికి ప్రతి సొసైటీకి జీవో నెంబర్ 560 ప్రకారం 5 ఎకరాల చొప్పున భూమి ఇవ్వాలి. ఖమ్మం జిల్లా ముత్తగూడెం గ్రామంలో ప్రభుత్వ భూమిలో తాటి ఈత చెట్లు నాటి కబ్జాలో ఉన్న కల్లు గీత సొసైటీకి భూమి హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఆగస్టు 18 లోపు నిర్మించాలి. జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టాలి.50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికుని కి 4,000 రూపాయల పెన్షన్ ఇవ్వాలి. జిల్లా ప్రధాన కార్యదర్శి,  గాలి మాట్లాడుతూ జిల్లాలో తాటి ఉత్పత్తుల పరిశ్రమను ఏర్పాటు చేసి గీత కార్మికులకు ఉపాధి కల్పించాలి అన్నారు.ప్రమాద నివారణకు  సేఫ్టీ మోకులు  పంపిణీ కార్యక్రమం చేపట్టాలని  ఏజెన్సీ ప్రాంతాలలో కల్లు సొసైటీలను పునరుద్ధరించాలని అన్నారు. ఆగస్టు రెండు నుండి 18 వరకు జిల్లాలో అమరుల యాదిలో కార్యక్రమం చేపడుతున్నామని దానిని జయప్రదం చేయాలని జిల్లా ప్రజలకు , గీతా కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ సమావేశంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు కొండం కరుణాకర్ మోటపోతుల వెంకటేశ్వర్లు కాసాని రమేష్ మొక్క నాగేశ్వరరావు బోల్లి కొండ పాపయ్య రెడ్డి మల్ల వెంకటయ్య శ వ గాని ఉపేందర్ మరికంటి శ్రీనివాసరావు ఆలూరి కోటయ్య నాయుడు ఎంకన్న మద్దెల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION



## అంజన్న హుండీ ఆదాయం 65 లక్షలు



అక్షర విజేత మల్యాల కొండగట్టు
తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామికి భక్తులు భక్తితో చెల్లించిన కానుకలను అధికారుల సమక్షంలో 12 వ తేదీ శుక్రవారం రోజున శ్రీ లలితా సేవా ట్రస్ట్ సభ్యులు 12 హుండీలు 35 రోజులవి విప్పి లెక్కించగా 65,39,167 రూ నగదు,30 గ్రాముల మిశ్రమ బంగారం,1 కిలో 850 గ్రాముల మిశ్రమ వెండి,38 విదేశీ కరెన్సీ నోట్లను వచ్చినట్లుగా తెలిపారు. హుండీ లెక్కింపు లో ఉప కమిషనర్ ఎన్ కవిత(వరంగల్),కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్,ఏఈఓ అంజయ్య,సూపరిండెంట్లు శ్రీనివాస్ శర్మ,చంద్రశేఖర్,ఎఎస్పై శ్రీనివాస్,ఆలయ సిబ్బంది,శ్రీ లలితా సేవా ట్రస్ట్ సభ్యులు మరియు హెూంగార్డ్స్ హుండీ లెక్కింపులో పాల్గొన్నారు

## బదిలీపై వెళ్తున్న బ్యాంకు ఉద్యోగులకు ఘనంగా సన్మానం



అక్షర విజేత పిట్లం.
బదిలీపై వెళ్తున్న బ్యాంకు ఉద్యోగులకు ఘనంగా సన్మానం వివరాలు కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోనీ రాంపూర్ దక్కన్ గ్రామీణ బ్యాంకులో పనిచేసినటువంటి మేనేజర్ ఎండి లతీఫ్ క్యాషియర్ రాజ్ కుమార్ ఫీల్డ్ ఆఫీసర్ భార్గవ్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా వారిని గౌరారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మహేష్ గుప్తా కుమ్మరి రాజు శాలువాతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మీరు పనిచేసిన కాలంలో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఎల్లవేళలా కృషి చేసినందుకు రాంపూర్ గ్రామీణ బ్యాంకు పరిధిలోని ప్రజలందరికీ తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వారు అన్నారు.

## చింతలపూడి ఏఎంసి చైర్మన్ కాపులకు కేటాయించాలి-కాపు జేఏసి



అక్షర విజేత: చింతలపూడి
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడటానికి కాపులు ఎంతగానో కృషి చేశారు అనేది అందరికీ తెలిసిన విషయమే. అదేవిధంగా చింతలపూడి నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి సొంగా రోషన్ కుమార్ గెలుపుకు జనసేన పార్టీలోని కాపుల పాత్ర ఎంతైనా ఉంది. చింతలపూడి నియోజకవర్గంలో ముఖ్యంగా చింతలపూడి మండలంలో జనసేన పార్టీని ఏకతాటిపై నడిపిన ఘనత చింతలపూడి జనసేనమండల ప్రెసిడెంట్ చీదరాల మధుబాబు కు చెందుతుంది. కాపులను సంఘటిత పరచటంలో మధుబాబు ఎనలేని కృషి చేశారు. తాజాగా చింతలపూడి 4 మండలాల కాపులు స్వచ్ఛందంగా జేఏసీగా ఏర్పడి చింతలపూడి నియోజకవర్గంలో కీలక నామినేటెడ్ పదవి అయినా మార్కెట్ యార్డ్ కమిటీ చైర్పర్సన్ పదవిని సౌమ్యుడు, ప్రజల మనిషి, పేదల పెన్నిధి, పిలిస్తే పలికేవాడు , అహర్నిశలు సమాజ శ్రేయస్సు కోరే తమ నాయకుడు మధుబాబుకు ఇవ్వాలని స్థానిక శాసనసభ్యులు సొంగ. రోషన్ కుమార్కు వినతిని సమర్పించారు.

## ఘనంగా వీడ్కోలు సన్మానం



అక్షర విజేత మరిపెడ:-
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీతారాంపురం నందు గతంలో పని చేసి బదిలీ అయి వెళ్లి నటువంటి వివిధ ఉపాధ్యాయులకు వీడ్కోలు సన్మానం ఘనంగా నిర్వహించారు
నూతనంగా పాఠశాలకు వచ్చినటువంటి ఉపాధ్యాయులను స్వాగత అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీ రామచంద్ర అధ్యక్షత వహించారు వారు. మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిత్యము కరిగే కొవ్వొత్తిలా తాను వెలుగుతూ విద్యార్థులకు వెలుగులను పంచుతూ తన జీవితాలను కరిగే కొవ్వొత్తిలా ఉపాధ్యాయుల జీవితాలు పిల్లల కొరకై ధారపోశారు. ఆ వెలుగులను అందుకొని ప్రతి విద్యార్థి తమ జీవితాలను వెలుగులతో నింపుకొని ఉపాధ్యాయుని కన్న మిన్న ఆయన అత్యున్నత స్థాయిలో తన జీవితాలు పునాది వేసుకోవాలని కోరారు. పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు బి రామ్మోహన్ ,విజయలక్ష్మి మేడం , బి వెంకటేశ్వర్లు ,శ్రీశైలం , సురేష్ మే రీ షీలా ,ప్రసాద్ రావు ,శంకర్ నాయక్ ప్రేమ్ సాగర్ , మధుకర్ ,రాజ్ కుమారి ,వెంకన్నగ్ గారు, సురేష్ ,సఫియా బేగం ఉమాదేవి బదిలీపై వెళ్లారు. మీరు ఈ పాఠశాలకు కుర్చీలను బహుకరించారు అలాగే నూతనంగా ప్రమోషన్స్ పై ఈ పాఠశాలకు విచ్చేసినటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందాన్ని కూడా స్వాగత అభినందనలతో సత్కరించి ఆహ్వానించారు.ఈ విద్యార్థు అభివృద్ధి స్థాయిని మరింతగా పెంచేందుకు కృషిచేస్తాము వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు వారి పిల్లలతో ఉన్న అనుభవాలు పంచుకుంటూ భావోద్వేలకు గురైనారు. విద్యార్థిని విద్యార్థులు తల్లితండ్రుతో పాటు మంచి మార్గదర్శకులు అయినా తమ గురువులకు దూరం అవుతున్నందుకు పిల్లలు కూడా భావోద్రేకాలకు లోనయ్యారు. జీవితంలో తల్లి తండ్రి తరువాత స్థానాన్ని పొందగలిగిన ఉపాధ్యాయులకు జన్మత రుణపడి ఉంటానని విద్యార్థులు కొని యాడినారు.

## తపస్ పల్లి (అయినాపూర్) రిజర్వాయర్ నీటితో నింపాలని జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డికి వినతి



అక్షర విజేత, కొమురవెల్లి:
దేవాదుల ద్వారా తపస్ పల్లి (అయినాపూర్) రిజర్వాయర్ నీటితో నింపి కొమురవెల్లి మండల అన్ని గ్రామాల చెరువు కుంటలను నింపి మండల రైతులకు సాగునీరు అందించాలని ఈరోజు జనగామ డిసిసి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కొమ్మూరి ప్రతాపరెడ్డి వెంటనే స్పందించి ఇరిగేషన్ అధికారులను వెంటనే తపస్పల్లి రిజర్వాయర్ కు నీటిని విడుదల చేయాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్, అయినాపూర్ మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు వలాద్రి అంజిరెడ్డి, కాగిత మోహన్ రెడ్డి, కాయిత శ్రీనాథ్ రెడ్డి, ఏర్పుల కృష్ణ, రిటైర్డ్ హెచ్ఎం దండ్యాల నారాయణ రెడ్డి, దేవరయ్య, రాజలింగం, కర్రొల్ల రాజు, ఈగ కనకరాజు, అక్కెం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## 15నుండి 19 వరకుఅంగన్వాడీల ధర్నాలు...!

### -పర్మిషన్ ఇవ్వాలని సిడిపిఓ కు వినతి

### -జిల్లా అధ్యక్షురాలుబెస్త సంపూర్ణ



అక్షర విజేత మరిపెడ:-
రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో 15 నుండి 19 వరకు అన్ని అంగన్వాడి కేంద్రాలకు చెందిన టీచర్లు, ఆయాలు ధర్నాలకు వెళుతున్నామని జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ తెలిపారు. శుక్రవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సిడిపిఓ కు పర్మిషన్ ఇవ్వాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంపూర్ణ మాట్లాడుతూ గత ఎన్నికల ల్లో అంగన్వాడిల పరిష్కరిస్తామని హామీలు ఇచ్చారని తెలిపారు. గత సమ్మె కాలం నాటి జీతాలు కూడా చెల్లించకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇచ్చిన హామీలు అమలు కోసం మరోసారి పోరాటాలకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు కుమ్మరి కుంట్ల జ్యోతి, నాయకురాలు జై ఉమారాణి, తదితరులు ఉఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు కుమ్మరి కుంట్ల జ్యోతి, నాయకురాలు జై ఉమారాణి, తదితరులు ఉన్నారు..

## బదిలీ పై వెళుతున్న ఎస్ఐ కి వీడ్కోలు నూతన ఎస్ఐ కి స్వాగతం పలికిన భీమ్రా మాజీ సర్పంచ్ బస్వరాజ్ పాటిల్ .



అక్షరవిజేత,కంగ్టి :
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలంలో ఎస్ఐ గా విధులు నిర్వర్తించిన ఎన్.విశ్వజన్ బదిలీ పై సంగారెడ్డి లోని టు టౌన్ ఎస్ఐ గావెళ్ళారు.ఆయన స్థానంలో కంగ్టి ఎస్ఐ గా ఎస్.విజయ్ కుమార్ భాధ్యతలు స్వీకరించారు.విషయం తెలుసుకుని భీమ్రా మాజీ సర్పంచ్ బస్వారాజ్ పాటిల్, నరేష్ రావు ఎన్.ప్రకాశ్ పండ్రే.విలాస్ రావ్ , బదిలీ అయిన ఎస్ఐ ఎన్.విస్వజన్ కి శాలువాతో సన్మానించి వీడ్కోలు పలికారు.అదేవిధంగా కొత్త గా కంగ్టి ఎస్ఐ గా భాధ్యతలు స్వీకరించిన ఎస్.విజయ్ కుమార్ కి శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు.

## నేడు విద్యుత్ సరఫరా కు అంతరాయం

అక్షర విజేత మరిపెడ:-
మరిపెడ సబ్ డివిజన్ పరిధిలోని మరిపెడ,ఎడ్జెర్ల, ఎల్లంపేట 33/11 కేవీ సబ్ స్టేషన్ లలో మరమ్మతులు కారణంగా శనివారంవిద్యుత్ సరఫరా కు అంతరాయం ఉంటుందని మరిపెడ విద్యుత్ శాఖ ఏడిఈ లోక్ నాథ్ రెడ్డి శుక్రవారం తెలిపారు.ఆయా సబ్ స్టేషన్ లలోని ఆయా గ్రామాలలోని విద్యుత్ వినియోగదారులకు 8గంటల నుండి సాయంత్రం 11 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.
విద్యుత్ వినియోగదారులు,రైతులు సహకరించగలరని ఏ డి ఈ కోరారు.

## ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ




అక్షర విజేత కొండపాక
మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులపై శుక్రవారం కొండపాకలో అధికారులు మండల స్థాయి సామాజిక తనిఖీ నిర్వహించారు. ఉపాధి హామీ లోని ప్రతి పనిని అధికారులు పూర్తిగా సమీక్ష చేసి రికార్డులను పరిశీలించారు. పనుల్లో జరిగిన అవకతవకలపై విచారణ చేశారు. డి ఆర్ డి ఏ అడిషనల్ పీడీ బాలకృష్ణ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఉపాధి హామీ తనిఖీ అధికారులు ప్రభాకర్, ఈజీఎస్ అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నెత్తిన బోనమెత్తిన వేములవాడ మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు ఎమాధవి



అక్షర విజేత వేములవాడ
వేములవాడ పట్టణంలోని పడమటి మున్నూరు కాపు సంఘం బోనాలు శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు ఆధ్వర్యంలో జరిపారు. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై బోనాల మహెూత్సవంలో పాల్గొన్నారు. ఈ బోనాల మహెూత్సవంలో మునిసిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి నెత్తిన బోనం ఎత్తుకొని ఊరేగింపుగా తరలి వెళ్లారు. వారి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, వేములవాడ పట్టణ కౌన్సిలర్లు నరాల శేఖర్, సీనియర్ నాయకులు నీలం శేఖర్, మాదాడి గజానంద రావు, వాసాల శ్రీనివాస్, మున్నూరు కాపు సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు. సీనియర్ నాయకులు నీలం శేఖర్, మాదాడి గజానంద రావు, వాసాల శ్రీనివాస్, మున్నూరు కాపు సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



అక్షర విజేత ఎర్రుపాలెం:
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చొరవతో సీఎం సహాయనిధి చెక్కులను శుక్రవారం మండల కాంగ్రెస్ కార్యాలయంలో లబ్ధిదారులకు మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ప్రభుత్వం ప్రజలకు అండదండగా ఉంటూ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్న పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన వ్యాఖ్యానించారు.మొత్తం ముగ్గురు లబ్ధిదారులకు సీఎం సహా సహాయనిధి చెక్కులను పంపిణీ చేశామని వారిలో సగ్గుర్తి వెంకటనారాయణ రూ. 49.000,వాగదాన్ని శిరీష రూ. 60.000, షేక్ షాహినా రూ. 45.000 అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు,సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, నియోజకవర్గం యూత్ ప్రధాన కార్యదర్శి దేవరకొండ రాజీవ్ గాంధీ,మీడియా ఇన్చార్జి మల్లెల లక్ష్మణరావు,ఎర్రుపాలెం టౌన్ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ ,క్లస్టర్ ఇంచార్జి గుడేటి బాబురావు, షేక్ బాజీ,దేవరకొండ ఏడుకొండలు,రేఖ నాగరాజు తదితరులు లబ్ధిదారులు పాల్గొన్నారు

# గురుకుల ప్రవేశాలకు ఉచిత కోచింగ్



అక్షర విజేత ఎర్రుపాలెం:
గురుకుల ప్రవేశాలు కొరకు ఐదో తరగతి లో చేరుటకు ప్రభుత్వ పాఠశాలల్లో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు మండల కేంద్రమైన మండల పరిషత్ కేంద్ర ప్రాథమిక పాఠశాలలో ఉచిత కోచింగ్ ఇవ్వబడునని విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు మిరియాలనాగేశ్వరావు శుక్రవారం మండల ప్రజానీకానికి తెలియజేస్తున్నారు. ఎలాంటి లాభంపేక్ష లేకుండా పేదలకు ఉచిత విద్యను అందించాలని సదుద్దేశంతో కోచింగ్ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. సమయం సాయంత్రం నాలుగు నుంచి ఐదు గంటల వరకు కోచింగ్ ఇవ్వబడునని, కోచింగ్ తీసుకోదలచిన వారు తమ తల్లిదండ్రులు తీసుకొని వచ్చి తమను సంప్రదించగలరని ఆయన కోరారు .ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని తమ పిల్లల భవిష్యత్తుకు బాసతగా ఉండాలని ఆయన తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు

# గుట్టలలో కుప్పలు తెప్పలుగా అక్రమ ఇసుక నిల్వలు పట్టించుకోని రెవెన్యూ అధికారులు



అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలో అక్రమ ఇసుక దందా జోరుగా కొనసాగుతుంది. మండలంలో కొందరు వ్యక్తులు గ్రూపుగా ఏర్పడి బిచ్కుంద పరిసర ప్రాంతాల గుట్టలలో ఇసుక డంపులు ఏర్పాటు చేసుకొని అక్రమంగా రవాణా కొనసాగిస్తున్నారు.అక్రమార్కులు అధిక ధరలకు ఇసుక అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. అధికారుల అండ దండలతోనే అక్రమ ఇసుక కొనసాగుతుందని ప్రజలు విమర్శిస్తున్నారు. పలుసార్లు అక్రమ ఇసుక దందాపై పేపర్లో కథనాలు వచ్చిన, ప్రజలు ఫిర్యాదు చేసిన అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని ఇసుక మాఫియాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మరికల్ లో ఆనవాయితీగా పీర్ల పండుగ..... -పండగ వైభవాన్ని చూడడానికి ప్రజల ఆసక్తి...





అక్షర విజేత /మరికల్ /ధన్వాడ:
మరికల్ : మరికల్ మండల కేంద్రంలో భక్తిశ్రద్ధలతో పీర్ల పండుగ ఎంతో సంతోషంగా ప్రారంభమయ్యాయి, మతసామరస్యానికి ప్రతిగా నిలిచే పీర్ల పండుగను హిందూ, ముస్లింలు సోదర భావంతో అత్యంత వైభవంగా జరుపుకుంటారు. ఇంత ఘనంగా జరిగే మొహరం పండుగ మరికల్ మండలంలోని వివిధ గ్రామాల నుండి మరికల్ మండల కేంద్రానికి పీర్లు రావడం అనాదిగా సాంప్రదాయం.ఈ పీర్ల పండుగ గ్రామస్తులకే కాకుండా, బంధువులు సైతం పెద్ద ఎత్తున వస్తూ ఉంటారు.దీంతో గ్రామంలో ఈ వారం రోజులు పండగ వాతావరణం నెలకొంటుంది.ప్రతి ఏటా అనవైతిగా గ్రామంలో చావడీలలో పీర్లను కూర్చోబెట్టి ఈ వారం రోజులు పూజలు నిర్వహిస్తూ ఉంటారు. గత సంవత్సరం వారు కోరుకున్న కోరికలు నెరవేరితే స్వామివారికి మొక్కలు తీర్చుకుంటారు. అంతేకాకుండా గ్రామస్తులంతా పెద్ద ఎత్తున వారం రోజులపాటు సవారి రోజు డప్పు,దరువులు, ఆట పాటలు ఎంతో సంతోషంగా జరుపుకుంటారు. ఈ సవారీ రోజు ఈ కార్యక్రమాలు అందరినీ అలరిస్తాయి. అదేవిధంగా పీర్లు ఊరేగింపుగా గ్రామపురవీధులలో తిప్పడం సంప్రదాయం, పీర్లు వస్తున్న సమయంలో భక్తులు ఊదు కడ్డీలు, చక్కెర, బెల్లం ముద్దలు, కానుకలుగా సమర్పించి ముక్కులు తీర్చుకుంటారు.ఈ ఉత్సవాలు ముగింపు పదవరోజు మరికల్ మండల కేంద్రంలో అన్ని పీర్ల సవారి కార్యక్రమం ఉదయం కనుల విందుగా ఉంటుంది. ముగింపు రోజు సాయంత్రం బేదభిప్రాయాలు లేకుండా కుల,మతాలకు అతీతంగా జన జాతరల తరలివెళ్లి పీర్లను భావి వరకు సాగనంపి,అల్విదా, అంటూ తిరిగి వస్తారు. ఏది ఏమైనా కులమతాలకు అతీతంగా జరిగే ఈ పండుగ శాంతికి, సామరస్యానికి ప్రతీక గా నిలుస్తా ఉన్నది.

# ఇండియా లీటరసీ ప్రాజెక్ట్ ద్వారా మోడల్ స్కూల్ కి ఆర్థిక సాయం

**మహేశ్వరం మోడల్ స్కూల్లో కంప్యూటర్ ల్యాబ్,సైన్స్ ల్యాబ్స్ ఏర్పాటు కోసం వెరిజాన్ సంస్థ చేయూత"**

**వేరీజాన్, లీటరసీ,సంస్థలకు ధన్యవాదాలు తెలిపిన ప్రిన్సిపల్ ధనంజయ్**






అక్షర విజేత మహేశ్వరం
మహేశ్వరం మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో "సిటిజెన్ వెరిజన్ ఇండియా స్పైస్ సాఫ్ట్ వేర్ కంపెనీ వారి ఆర్థిక సహకారంతో మరియు ఇండియా లిటరసీ ప్రాజెక్టు వారి సౌజన్యంతో 12 కంప్యూటర్లతో ఐసిటీ కంప్యూటర్ ల్యాబ్, 1లాప్ టాప్ మరియు ప్రొజెక్టర్ ఏర్పాటుతో స్మార్ట్ క్లాస్ రూమ్, ఫిజికల్ సైన్స్ ల్యాబ్ మరియు బయోలాజికల్ ల్యాబులను సుందర్ సదాపతి, సీనియర్ డైరెక్టర్ ప్రారంభించారు,
వేరిజన్ సంస్థ ప్రతినిధులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీని వినియోగించుకొని ప్రత్యక్ష అనుభవాల ద్వారా సబ్జెక్టు పై అవగాహన పెంపొందించుకునేలా కంప్యూటర్ ల్యాబ్స్ మరియు సైన్స్ ల్యాబ్స్ ను వినియోగించుకోవాలని కోరారు మరియు విద్యార్థులకు క్విజ్ ప్రోగ్రాం నిర్వహించి విజేతలకు అవార్డులను ప్రధానం చేయడం జరిగింది.అలాగే మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసరించి భవిష్యత్తులో విద్యార్థులు తమ గమ్యాలను ఏ విధంగా చేరుకోవాలో విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.
ఈ యొక్క కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బి.ధనుంజయ్,ఇండియా లిటరసీ ప్రాజెక్టు టీం మెంబర్ శ్రీనివాస్ మరియు వేరిజాన్ సంస్థ ప్రతినిధులు సతీష్ మందపాటి,రఘునాథ్ మందపాటి,రఘునాథ్ సింగరావేలు,సుజ్జి, రుద్రయ్య, నిహారిక, అర్చన,రేవతి, సూరవ్ నిధి ,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు .

# వ్యవసాయ రంగాన్ని, రైతులను కాపాడుకునేందుకే రైతు భరోసా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



అక్షర విజేత:అచ్చంపేట
వ్యవసాయ రంగాన్ని, రైతులను కాపాడుకునేందుకే ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తుంది ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాస్థాయి సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి సమక్షంలో నిర్వహిస్తున్న రైతు భరోసా జిల్లా సమీక్ష సమావేశంలో ...
ఉమ్మడి మహబూబ్ నాగర్ జిల్లా సహచర ఎమ్మెల్యేలతో కలిసి సమావేశంలో పాల్గొనడం జరిగింది.ఈ సమావేశం లో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ.
రైతు భరోసా కార్యక్రమాన్ని నిర్దిష్టంగా అమలు చేయాలనే లక్ష్యంతో అన్ని జిల్లాల్లో అందరి సలహాలు,సూచనలు క్రోడీకరించి చట్టసభలలో ప్రస్తావనకు తీసుకువచ్చి,ఈ అంశాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు

# చింతలపూడిలో బియ్యం, కందిపప్పు చౌక ధరల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే



అక్షర విజేత: చింతలపూడి
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమము అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి పరిపాలన సాగిస్తున్నారని చింతలపూడి నియోజకవర్గ ఎన్డీఏ శాసనసభ్యులు సంఘ రోషన్ కుమార్ అన్నారు. చింతలపూడి పట్టణంలో చౌక ధరలకు బియ్యం, కందిపప్పు విక్రయ కేంద్రాన్ని చింతలపూడి శాసనసభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నెంబర్ వన్ క్వాలిటీ బియ్యం 55 రూపాయల ధర ఉండగా సామాన్యుడికి అందుబాటులో 49 రూపాయలకి ఈ ప్రభుత్వం అందిస్తుందని గత ప్రభుత్వంలో కేజీ కందిపప్పు 185 రూపాయలు ధర ఉండగా ప్రభుత్వం 160 రూపాయలకే మధ్యతరగతి కుటుంబాలకు అందింస్తోందని అన్నారు.
ఈ కార్యక్రమంలో మధ్య తరగతి కుటుంబాలకు చాలా సరస్వమైన ధరకే ప్రభుత్వం అందిస్తుందని చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో యువ రైతు ఆత్మహత్య చికిత్స పొందుతూ మృతి.

అక్షరవిజేత, దేవరకొండ



చందంపేట మండలం, తెల్దేవరపల్లి గ్రామానికి చెందిన సపావట్ రమేష్ (27) తనకున్న ఎకరం భూమి తో పాటు మరో ఐదెకరాల భూమి కౌలు కు తీసుకొని పత్తి పంట సాగు చేసాడు. వర్షం సకాలంలో అనుకూలయించక, పంట ను కాపుడుకొనే ప్రయత్నం లో ఇటీవల తన వ్యవసాయం పొలంలో దాదాపు 6 బోర్లు వేసాడు. పంట సాగు కోసం చేసిన అప్పుతో పాటు బోర్ వేసిన అప్పు తోడు అయింది. అప్పు తీర్చే మార్గం లేక తన వ్యవసాయ పొలంలో ఉన్న చెట్టుకు ఉరిసవేసుకోగా గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఓవైసీ హాస్పిటల్ కి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు

## జర్నలిస్టుపై దాడిని ఖండించిన మన ప్రెస్ క్లబ్ కోరుట్ల పాత్రికేయులు



అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి
ఉస్మానియా యూనివర్సిటీలో నిరుద్యోగుల ప్రధాన సమస్యలపై విద్యార్థులు చేస్తున్న నిరసన కార్యక్రమాన్ని కవర్ చేయడానికి వెళ్లిన జీ తెలుగు పాత్రికేయుడు శ్రీ చరణ్ పై ఒక హుందాగల వృత్తిలో కొనసాగుతున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేందర్ చట్టవిరుద్ధంగా చేసిన దాడిని కోరుట్ల మన ప్రెస్ క్లబ్ తీవ్రంగా ఖండించింది. శుక్రవారం కోరుట్ల పట్టణంలోని మన ప్రెస్ క్లబ్ బ్ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు అరికట్టవలసిన బాధ్యత ముఖ్య మంత్రిపై సంబంధిత మంత్రులు అధికారులపై ఉందని మన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉరుమడ్ల శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు స్పష్టం చేశారు. సమాజానికి నాలుగు స్తంభంగా వ్యవహరించి పాత్రికేయ వృత్తిని ఎవరైనా గౌరవించవలసిందేనని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టులకు ఇచ్చిన హక్కులను కాపాడే బాధ్యత కలిగిన నాయకులు పోలీసులు ఇలా వ్యవహరించడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం అలుపెరగని పోరాటం చేస్తున్న పాత్రికేయులపై ఇలాంటి దాడులకు పాల్పడడం పిరికిపంద చర్య అవుతుందని పేర్కొన్నారు. బల్కంపేట ఎల్లమ్మ ఆలయం సమీపంలో మహిళా జర్నలిస్టుపై, గాంధీ ఆసుపత్రిలో కవరేజ్ కి వెళ్ళిన వీడియో జర్నలిస్టపై అకారణంగా జర్నలిస్టులపై దాడికి పాల్పడిన సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేందర్ పై, ఇతర జర్నలిస్టులపై దాడికి పాల్పడిన వారిపై చట్టారీత్యా తగు చర్యలు తీసుకోవాలని మన ప్రెస్ క్లబ్ కోరుట్ల పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మన ప్రెస్ క్లబ్ పాత్రికేయులు కత్తిరాజ్ శంకర్, మన తడుపుల నాగరాజు, దయా మదన్, మంచి కట్ల విజయ్, చింతాజీ రాధాకృష్ణ, కోడూరి ప్రేమ్ కుమార్, చిట్యాల గంగాధర్ జాగిలం కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి వివరాలు వెల్లడించిన ఎస్సై స్రవంతి

అక్షర విజేత కోట్ పల్లి



లారీ ద్విచక్ర వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కోట్ పల్లి పోలీస్ ఠానా పరిధిలో శుక్రవారం చోటుచేసుకుందని ఎస్సై స్రవంతి పేర్కొన్నారు. కోట్ పల్లి ఎస్సై స్రవంతి తెలిపిన వివరాల ప్రకారం దారూర్ మండలం అవుసు పల్లి గ్రామానికి చెందిన పరిగి లాలయ్య(41) ద్విచక్ర వాహనంపై తన భార్య భారతమ్మను పెద్దేముల్ తమ బంధువుల వద్ద విడిచిపెట్టి తన గ్రామనికి తిరిగి వస్తుండగా ఓగులాపూర్ గేట్ సమీపాన ఎదురుగా వస్తున్న లారీ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు దారూర్ వ్యవసాయ మార్కెట్లో దినసరి కూలిగా పనిచేస్తున్నాడు. మృతుడికి ఇద్దరు అమ్మాయిలు విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. కేసు నమోదు చేసుకొని,తాండూరు జిల్లా ఆస్పత్రిలో పంచనామా నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించామని ఎస్సై స్రవంతి తెలిపారు.
కోట్ పల్లి ఎస్సై స్రవంతి తెలిపిన వివరాల ప్రకారం దారూర్ మండలం అవుసు పల్లి గ్రామానికి చెందిన పరిగి లాలయ్య(41) ద్విచక్ర వాహనంపై తన భార్య భారతమ్మను పెద్దేముల్ తమ బంధువుల వద్ద విడిచిపెట్టి తన గ్రామనికి తిరిగి వస్తుండగా ఓగులాపూర్ గేట్ సమీపాన ఎదురుగా వస్తున్న లారీ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు దారూర్ వ్యవసాయ మార్కెట్లో దినసరి కూలిగా పనిచేస్తున్నాడు. మృతుడికి ఇద్దరు అమ్మాయిలు విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. కేసు నమోదు చేసుకొని,తాండూరు జిల్లా ఆస్పత్రిలో పంచనామా నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించామని ఎస్సై స్రవంతి తెలిపారు.



## అక్రమంగా తరలిస్తున్న ప్రభుత్వ రేషన్ బియ్యంనీ పట్టుకున్న పోలీసులు

### ఆటోలో అక్రమంగా దాచిపెట్టిన ప్రభుత్వ రేషన్ బియ్యం 45 క్వింటాళ్ల (పి డి ఎస్ రైస్) పట్టుకున్న సిద్దిపేట టాస్కోర్స్ దుబ్బాక పోలీసులు



అక్షర విజేత సిద్దిపేట
దుబ్బాక పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామ శివారులో మోతె శ్రీనివాస్, నూనె ప్రశాంత్, చింతల రవి, వీబుది సలీమ్, వీబుది సాయి ఐదుగురు కలసి ఆటో నెంబర్లు ఎ పి 23యు-5890, ఏపీ15 వై-7413, ఏపీ23 ఎక్స్-4002 గల ఆటోలలో ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా అక్రమంగా ప్రభుత్వ రేషన్ బియ్యం అమ్మడానికి తీసుకొని వెళుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది దుబ్బాక పోలీసులు వెళ్లి పట్టుకున్నారు.దుబ్బాక పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో,పట్టణాలలో ఇసుక అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, గుట్కాలు కలిగి ఉన్న రవాణా చేసిన మరియు మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమం



అక్షర విజేత పిట్లం.
కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని పిట్లం గ్రామపంచాయతీ పరిధిలో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శి యాదగిరి పంచాయతీ సిబ్బంది చేత ఇంటింటికి తిరుగుతూ కుండీలో నీళ్లు నిలువ ఉంచకుండా చూసుకోవాలని పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. నేటి గుంతలు దోమలు నిలవకుండా ఆయిల్ బాల్స్ వేయడానికి పంచాయతీ సిబ్బంది చేతపంచాయతీ సిబ్బంది చేత ఏర్పాటు చేస్తున్నామని గ్రామంలో నీ అన్ని వీధులలో మురికి గుంతలు శుభ్రంగా ఉండే విధంగా చూస్తామని దోమల నివారణకు ముందస్తు చర్యలు చేపడుతున్నామని వారు తెలిపారు.

## వేద స్కూల్లో కిశోర బాలికల అవగాహన సదస్సు

అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట: వేద స్కూల్లో శుక్రవారం వేద పాఠశాలలో కిశోర్ బాలికల అవగాహన సదస్సు ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ హాస్పిటల్ నందు సుదీర్ఘ కాలము నిస్వార్ధంగా సేవలందిస్తున్న ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మీ కుమారి కిశోర బాలికల ఆరోగ్య సమస్యలు, ముఖ్యంగా ఋతుక్రమములో వచ్చేటటువంటి సమస్యలను వారికి అవగాహన కల్పిస్తూ, బేకరీ ఐటమ్స్ తినరాదు ఎక్కువగా ఐరన్ ఉండే పదార్థాలను తినాలి అంటే ఆకుకూరలు రకరకాల పండ్లు తీసుకోవాలి ఋతుక్రమ రోజులలో తరచుగా పరిశుభ్రత పాటిస్తూ ఉండినట్లయితే ఇన్ఫెక్షన్స్ నుండి తప్పించుకోవచ్చు .తగిన సూచనలు, జాగ్రత్తలను మరియు ధైర్యాన్ని, పరిష్కార మార్గాలను ఉదాహరణతో బాలికలకు వివరించడం జరిగింది. అలాగే ఆయా సమయాలలో అవగాహన కల్పించడంలో తల్లి బాధ్యత ఎంతైనా ఉన్నదని ,వారిలో బిడియం, సిగ్గు ,జంకు వంటి లేకుండా ఇటువంటి ఋతు సమస్యలు సహజమేను ఆందోళన చెందవలసిన పనిలేదు అనేటువంటి దృఢమైన నమ్మకాన్ని దాపరికం లేకుండా చెప్పవలసిన బాధ్యత మీ మీద కూడా ఉండదని తెలియజేశారు. చిన్నచిన్న సమస్యలు వచ్చినప్పుడు వాటిని ఏ విధంగా అధికమించాలో ఉదాహరణలతో చక్కగా బాలికలకు వివరించి చెప్పారు .

## డిస్టె ప్రాపర్టీ 37 కాటన్ బీర్లు. క్వాటర్లు. బాటిళ్లు ధ్వంసం



అక్షర విజేత గజ్వేల్ :
సిద్దిపేట జిల్లా గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత సంవత్సరం ఎలక్షన్లో పట్టుబడిన మందు బాటిలను సిద్దిపేట్ అసిస్టెంట్ ఎక్సైజ్ , మురిపి జగన్నాధ్ న్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బ్రహ్మానందరెడ్డి . గజ్వేల్ సిఐ సైదా. గజ్వేల్ ఎక్సైజ్. ఎస్సై శ్రీనివాసరెడ్డి, ఆధ్వర్యంలో డిస్టె
ప్రాపర్టీ 37 కాటన్ బీర్లు. క్వాటర్లు. బాటిళ్లను ధ్వంసం చేశారు ఈ సందర్భంగా అసిస్టెంట్ ఎక్సైజ్ , మురిపి జగన్నాధ్ న్, మాట్లాడుతూ డిస్టిక్ ఎక్సైజ్ సంగారెడ్డి హరికిషన్ ఆదేశాల మేరకు డిస్టె ప్రాపర్టీ, లో గజ్వేల్ ఎక్సైజ్ గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎంపీ ఎలక్షన్లో పట్టుబడిన 24 కాటన్ల మందు బాటిలను కేసు నమోదు చేయగా శుక్రవారం రోజున డిస్కవరీ చేయమని ఆర్డర్ పైన గజ్వేల్ సిఐ సైదా ఎక్సైజ్ శ్రీనివాస్ రెడ్డి పోలీస్ సిబ్బందితో 24 కేసుల సంబంధించిన బాటిలను వివిధ రకాల సంబంధించిన బాటిలను కింగ్ ఫిషర్. రాయల్ స్టాగ్. కింగ్ ఫిషర్ సాంగ్ ,ఓసి మరియు వివిధ రకాల బ్రాండ్లను గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ధ్వంసం చేయడం జరిగినది

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



అక్షర విజేత పిట్లం.
కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని సి హెచ్ సి కేంద్రంలోనీ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం డాక్టర్ భాస్కర్ రెడ్డి నిర్వహించారు. ఓపి 75 మందిని పరీక్షించగా ఐఓఎల్ 04 మందిని ఆపరేషన్ కొరకు బోధన్ కంటి ఆసుపత్రికి పంపించారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు-లయన్ కాశిరెడ్డి, కార్యదర్శి-వేణుగోపాల్, కోశాధికారి -బాలు, జోన్ చైర్మన్ ఎస్ వి. కిషన్, సభ్యులు సంతోష్ , డాక్టర్. శివకుమార్ డాక్టర్. సమధ్ సార్ పాల్గొన్నారు........

## వీఆర్వోల సమస్య పరిష్కారం చేస్తాం.

### తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
వనపర్తి రైతు భరోసా పథకం పై ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి ఉన్నత సమావేశం నిర్వహించారు కార్యక్రమానికి హాజరైన రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని వనపర్తి జిల్లా పూర్వ వి ఆర్ ఓ లు కలిసి వినతి పత్రం అందజేశారు.దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి మీ ఫైల్ సర్క్యులేట్ లో ఉంది త్వరలో మీ సమస్య పరిష్కారం అవుతుంది సందర్భంగా తెలియజేశారు కార్యక్రమంలో పూర్వ విఆర్వోల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బచ్చలకూర పరమేశ్వర్.. కిరణ్ కుమార్ రెడ్డి.. కిషన్ రావు.. స్వాతి.. శ్రీశైలం.. గోపాల్ రావు సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

విజేత
శనివారం జూలై 13,2024
హైదరాబాద్




అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE
ENABLE
NOTIFICATION



## పెద్దమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న బిజెపి వరంగల్ జిల్లా నాయకులు రాణా ప్రతాప్ రెడ్డి




అక్షర విజేత నర్సంపేట

నర్సంపేట పట్టణంలో ముదిరాజుల ఇలవేల్పు పెద్దమ్మ తల్లి వనభోజనాల జాతర సందర్భంగా ముదిరాజ్ కుల సంఘ పెద్దల ఆహ్వానం మేరకు నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్ లో ఉన్న పెద్దమ్మతల్లి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రజల సుఖ సంతోషాలతో,ఆరోగ్యాలతో బాగుండాలని అమ్మవారికి మొక్కుకున్న వరంగల్ జిల్లా నాయకులు డా,,గోగుల రాణా ప్రతాప్ రెడ్డి . అనంతరం దేవాలయం కమిటీ సభ్యులు రాణా ప్రతాప్ రెడ్డి ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు, పతాధికారులు, కౌన్సిలర్లు, మండల నాయకులు, యువ మోర్చా నాయకులు, మహిళా మోర్చా నాయకురాల్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలుర గురుకులం తుని విద్యార్థులు త్రిబుల్ ఐటీ, శ్రేష్ట లోఎంపిక.





అక్షర విజేత కోటనందూరు

కాకినాడ జిల్లా, తుని లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం విద్యార్థులకు త్రిబుల్ ఐటీ లో ఒకరికి, శ్రేష్ట స్కీములో ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఎం రాజు తెలియజేశారు. వివరాల్లోకి వెళ్తే ఎస్ ఎస్ సి – 2024 లో ఉత్తీర్ణుడైనటువంటి పెద్దాడ చందు అనే విద్యార్థి త్రిబుల్ ఐటీ కి ఎంపికై ఉత్తమ ఫలితం సాధించి ఆర్జీయూకేటీ శ్రీకాకుళంలో సీటు సాధించారు మరియు శ్రేష్ట స్కీమ్ 2024 ఆల్ ఇండియా వైజ్ నిర్వహించిన ప్రవేశ పరీక్షలలో తొమ్మిదవ తరగతి విద్యార్థులు కోరుబిల్లి మధు 565 ర్యాంకు, ముక్కుడుపల్లి జీవనజ్యోతి 1207 ర్యాంకులు సాధించి నట్లు తెలియజేశారు. వీరిని గురుకుల ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించారు.

## ప్రజా సమస్యలపై ప్రశ్నించే గలం ప్రజాసేవకుడు కొప్పుల మధు పై అక్రమార్కుల దాడి.



అక్షర విజేత: జడ్చర్ల:

మిడ్జిల్ మండలం మల్లాపూర్ గ్రామంలో స్థానిక ఇసుక మొర్రం వ్యాపారస్తులు అనుమతి లేకుండా మల్లాపూర్ గ్రామం నుంచి వెల్జాల్ గ్రామం వరకు పెద్ద పెద్ద టిప్పర్లతో మొర్రంను తరలిస్తున్నారు. దీనిని గమనించిన స్థానిక ప్రజా సేవకుడు కొప్పుల మధు అధికారుల మరియు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తే పట్టించుకోకపోగా స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా పక్కా ప్రణాళికతో అక్రమార్కుల చేత కొప్పుల మధుపై దాడి చేయించినారు. దీనిపై అధికార ప్రభుత్వం మోకపై విచారణ చేయించేంతవరకు పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని అప్పటివరకు తన పోరాటం ఆగదని కొప్పుల మధు తెలియజేసినాడు.

## వర్షాకాలంలో అంటూ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్త వహించాలి

### - రాజేంద్రనగర్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్

### - రాజేంద్రనగర్ సర్కిల్ ఉప కమిషనర్ రవికుమార్,




అక్షరవిజేత,రాజేంద్రనగర్ :

సీనియర్ ఎంటోమోలోజిస్ట్ నామాల శ్రీనివాస్ మాట్లాడుతూవిద్యార్థులు తమ ఇంటి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని అన్నారు.దోమలు కుడితే,మలేరియా, డెంగ్యూ,బోదకాలు,ఫైలేరియా, టైఫాడ్ తదితర రోగాల భారిన పడే అవకాశాలు ఉన్నాయని అన్నారు. కావున ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిలువకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాచంద్రనగర్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ మున్సిపల్ అధికారులు శానిటేషన్. ఎంటోమాలజీ అధికారి శ్రీనివాస్ ఏఈ ఉదయ్ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి



అక్షరవిజేత,చెన్నారావుపేట :

చెన్నారావుపేట మండలంలో16 చింతల తండా గ్రామంలో ప్రేమోన్మాది దాడిలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పరామర్శించి వారికి ధైర్యం కల్పించారు ఈ సందర్భంగా శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ హంతకుడు ప్రేమోన్మాది నాగరాజును ప్రభుత్వం పరంగా ఫాస్ట్రాక్ కోర్టు ద్వారా కఠిన శిక్ష పడే విదంగా చూస్తామని అన్నారు.తల్లితండ్రులను కోల్పోయిన పిల్లలకు ప్రభుత్వం తరుపున ఖర్చుల నిమిత్తం నాలుగు లక్షల ఇరవై ఐదు వేల రూపాయలు అందిస్తామని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు.ప్రభుత్వం నుండి ఎక్స్ గ్రేషియా అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తల్లితండ్రులను కోల్పోయిన పిల్లల చదువులకు మరియు వారి రక్షణకు ప్రభుత్వం భాధ్యత తీసుకుని వారికి ప్రభుత్వ ఉద్యోగాలు కూడా కల్పిస్తామని అన్నారు.నిందితునికి వెంటనే శిక్ష పడేలా చూస్తామని ప్రభుత్వం పిల్లలకు అండగా ఉంటదన్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి 19 మంది విద్యార్థులు అస్వస్థ గురైన ఘటన



అక్షర విజేత, తాండూరు

తాండూర్ నియోజకవర్గం పెద్దేముల్ మండలం పరిధిలోని కందనేల్లి తాండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మధ్యాహ్నం భోజనం తర్వాత 19 మంది విద్యార్థులకు భోజనం వికటించి అస్వస్థితికి గురయ్యారు.వెంటనే తాండూర్ మాత శిశు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. 19 మంది చిన్నారులకు చికిత్స అందిస్తున్న డాక్టర్లు అందులో ముగ్గురు చిన్నారు. తీవ్ర అస్వస్థితి గురయ్యారని డాక్టర్లు పేర్కొన్నారు

చికిత్స పొందుతున్న చిన్నారులు

## నిరుద్యోగులకు ఉపయోగపడని డీఎస్సీని వెంటనే రద్దు చేయాలి: నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:

నర్సాపూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల కోసం వేసిన డీఎస్సీనీ వెంటనే రద్దుచేసి మెగా డీఎస్సీ వెయ్యాలని ఆమె అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీని మర్చిపోయి వారిని ఇబ్బంది పెట్టే కార్యక్రమాలు చేస్తుందని ఆమె అన్నారు. గత నెల రోజుల నుండి నిరుద్యోగులు రాష్ట్రంలో ధర్నాలు, సమ్మెలు, రాస్తారోకోలు చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఆమె ఎద్దేవా చేశారు. గతంలో నిరుద్యోగులు ధర్నాలు చేస్తే ప్రభుత్వం వారిని పిలిచి వాళ్ళ వారి సమస్యలు తెలుసుకొని పరిష్కారం అయ్యే%ా

## తెలంగాణ రాష్ట్ర డీజీపీని కలిసిన జుక్కల్ ఎమ్మెల్యే



అక్షర విజేత పిట్లం.

తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ )గా బాధ్యతలు చేపట్టిన శ్రీ డా. జితేందర్ ఐపీఎస్ నీ రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సమగ్రంగా, సమున్నతంగా రైతు భరోసా

### అర్హులకే సంక్షేమం అందేలా పటిష్టమైన చర్యలు

### కప్పాటి పాండురంగారెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్

అక్షర విజేత మహేశ్వరం

సంక్షేమమే ధ్యేయంగా రేవంత్, సర్కార్ రాష్ట్రంలో పలు కీలక పథకాలు అమలు చేస్తోంది.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారెంటీలను అర్హులైన పేదలందరికీ అందేలా ప్రజా ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తుంది. మొదటగా మహిళలకు ఉచిత బస్సు సదుపాయం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం రూ.10 లక్షలకు పెంపు, రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తు వంటి గ్యారంటీలను అమలు చేసింది. మరోవైపు రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం అడుగులేస్తోంది. ఇందులో భాగంగా రైతు భరోసా నిధుల మంజూరుపై సర్కార్ ఫోకస్ పెట్టింది. ఇదివరకులా కాకుండా సమగ్రంగా, సమున్నతంగా ఈ రైతు భరోసా సాయం అందేలా విధివిధానాలు రూపకల్పన జరుగుతుంది.మహిళలకు ఉచిత బస్సు సదుపాయం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం రూ.10 లక్షలకు పెంపు, రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తు వంటి గ్యారంటీలను అమలు చేసింది. మరోవైపు రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం అడుగులేస్తోంది. ఇందులో భాగంగా రైతు భరోసా నిధుల మంజూరుపై సర్కార్ ఫోకస్ పెట్టింది. ఇదివరకులా కాకుండా సమగ్రంగా, సమున్నతంగా ఈ రైతు భరోసా సాయం అందేలా విధివిధానాలు రూపకల్పన జరుగుతుంది.ఇదివరకులా కాకుండా సమగ్రంగా, సమున్నతంగా ఈ రైతు భరోసా సాయం అందేలా విధివిధానాలు రూపకల్పన జరుగుతుంది.

కప్పాటి పాండురంగా రెడ్డి,
రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్

Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNE HITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state . Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 ,